# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 112 | హైదరాబాద్ | శనివారం 18-10-2025 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

హెచ్-1బీ ఫీజుల పెంపు: ట్రంప్ సర్కార్‌ను కోర్టుకు లాగిన చాంబర్ ఆఫ్ కామర్స్

## నేటి భారతం

పరోక్షే కార్యహంతారం ప్రత్యక్షే ప్రియవాదినమ్।
వర్జయేత్తాదృశం మిత్రం విషకుంభం పయోముఖమ్".
అర్థం: మన ముందు తీయగా మాట్లాడి, మన వెనుక మనకు హాని చేసేవాడు విషం నిండిన కుండ లాంటివాడు. అలాంటి స్నేహితుడికి దూరంగా ఉండాలి.

- ఇంద్రివల్లి గోవర్ధన్



11లో

హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో
## ఈడీ తనిఖీలు

- ఆర్బీఐ లైసెన్స్ లేకుండా సంస్థలను నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు
- ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో సోదాలు
- పలు సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని సాగిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడి

భారతదేశ పురోగతికి
## నదులే రహదారులు: ప్రధాని


11లో

- జలమార్గాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సోనోవాల్ వ్యాసం షేర్ చేసిన ప్రధాని మోదీ
- 2014లో 5గా ఉన్న జాతీయ జలమార్గాలు ఇప్పుడు 111కి పెంపు
- పదేళ్లలో 18 నుంచి 145 మిలియన్ టన్నులకు చేరిన సరకు రవాణా
- రివర్ టూరిజంలోనూ భారీ వృద్ధి... 25 క్రూయిజ్ నౌకలు ఏర్పాటు
- వికసిత్ భారత్ లక్ష్యంలో జలమార్గాలే కీలకమన్న కేంద్రం



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయాక తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్ తో సుసంపన్నంగా ఉండేది. నిధులు, నీళ్లు, నియామకాలు అన్న నినాదంతో సాగిన తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున రేగింది.. కేసీఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణను సాధించుకున్నాం... తెలంగాణ వాసులంతా ఎంతో సంతోషంగా ఫీల్ అయ్యారు.. కానీ ఆ సంతోషం ఎంతో కాలం నిలువలేదు... ముఖ్యమంత్రిగా కేసీఆర్ 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని తీవ్రమైన విమర్శలు చేసి ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది... యువ నాయకుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాడు.. రాష్ట్రానికి ఏదో చేస్తాడని భావించిన రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ బాటలోనే పరిపాలన కొనసాగిస్తుండడం ఆందోళన కలిగించింది.. దీనికి తోడు మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రం అప్పులు పాలు కావటం గత పది సంవత్సరాల్లో మనం చూసాం.. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించే ప్రయత్నాలు ఒక్కటి కూడా సాగకపోవడం దురదృష్టకరం... ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రానికి ఆర్థిక మాంద్యం ఎదురవబోతోంది అన్న విషయం ఆందోళన కలిగిస్తోంది.. మరి ఈ పరిస్థితులను రేవంత్ సర్కార్ ఎలా ఎదుర్కోబోతోంది అన్నది ఉత్కంఠగా మారింది...

ఇబ్బందుల్లో పడనున్న
## తెలంగాణ రాష్ట్రం

12లో

- ప్రభుత్వానికి ఎదురవనున్న పెను సవాళ్లు
- ఆర్థిక ఇబ్బందులతో అంతులేని ఇబ్బందులు
- మైనస్ లోకి చేరనున్న ద్రవ్యోల్బణం.
- సామాన్య ప్రజలకు కొంతమేర ఉపశమనం.
- రిటైల్ బిజినెస్ లో కనిపిస్తున్న తగ్గుదల.
- మూడు నెలల పాటు ప్రభుత్వానికి గట్టి దెబ్బ
- నిపుణులతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి
- ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంలో ఎదురవబోతున్న సమస్యలు
- స్థానిక ఎన్నికల్లో ఇప్పటికే గందరగోళ పరిస్థితి.
- బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో అనిశ్చిత పరిస్థితి.
- ఇప్పుడు ఆర్థిక మాంధ్యాన్ని ఎలా ఎదుర్కొంటాడో రేవంత్ రెడ్డి తెలివికి ఒక పరీక్ష
- తెలంగాణలో ఎదురవబోతున్న పరిస్థితులపై ' ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ" అందిస్తున్న ప్రత్యేక కథనం.





జూబ్లీహిల్స్
## ఉప ఎన్నిక..

వచ్చే నెల 11న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు

- నియోజకవర్గంలోని కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు ప్రకటించిన ప్రభుత్వం
- ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి
- కొనసాగుతున్న నామినేషన్ల ప్రక్రియ

11లో

ప్రజల్లోకి కవిత... అక్టోబర్ 25 నుంచి
## రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'



- ప్రజా సమస్యలే ప్రధాన అజెండాగా రాష్ట్రవ్యాప్త పర్యటన
- ఆరు హామీల అమలు, బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రధానంగా దృష్టి
- నిరుద్యోగులు, రైతులు, మహిళల సమస్యల పరిష్కారమే లక్ష్యం

11లో

ఏపీ పర్యటన ఎంతో తృప్తి కలిగించిందని
## ప్రధాని చెప్పారు: సీఎం చంద్రబాబు

- ప్రధాని నరేంద్ర మోదీ ఏపీ పర్యటనపై సీఎం చంద్రబాబు సంతృప్తి
- టూర్‌ను విజయవంతం చేసిన మంత్రులు, అధికారులకు అభినందనలు
- కర్నూలు సభ ప్రజలకు బలమైన సందేశాన్ని ఇచ్చిందన్న ముఖ్యమంత్రి
- శ్రీశైలం దర్శనంపై ప్రధాని ఎంతో సంతోషం వ్యక్తం చేశారన్న సీఎం
- 'సూపర్ జీఎస్టీ' కార్యక్రమాలపై పుస్తకం తీసుకురావాలని ఆదేశం


11లో

# బంగారం ధరలకు కళ్లెమెప్పుడు

దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు.బంగారం ధర ప్రతిరోజు భారీగా పెరుగుతోంది. అడ్డు అదుపు లేకుండా పసిడి ధరలు పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లో పరిస్థితులే కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. ఓవైపు భారీగా పెరిగిన ధరల నేపథ్యంలో పసిడి ఆభరణాలు కొనుగోలు చేసేందుకు జనాలు షాపులకు రావడం లేదు. మరోవైపు తయారీదారులకు కూడా భారీగా పెరిగిన పసిడి ధరలతో ఆభరణాలు తయారు చేయాలంటే కూడా 24 క్యారెట్ల గోల్డ్ బిస్కెట్లను కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు మార్కెట్లో ఆశించినంత సేల్స్ లేకపోవడంతో పసిడి వ్యాపారులు సైతం పెద్ద ఎత్తున నష్టపోతున్నారని చెప్పవచ్చు. పెరుగుతున్న ధరల వల్ల అటు కస్టమర్లు, అలాగే మరోవైపు బంగారు ఆభరణాల తయారీదారులు సైతం నష్టపోతున్నారు. డిమాండ్ తగ్గిపోవడంతో పాటు, ముడి బంగారం ధర భారీగా పెరిగిపోవడం వల్ల అటు తయారీ దారులకు కూడా పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడింది.

ఇదిలా ఉంటే అటు దేశీయంగా బంగారు ఆభరణాలకు డిమాండ్ లేకపోయినప్పటికీ బంగారం ధర ఎందుకు పెరుగుతుందా అనే సందేహం కలగవచ్చు. నిజానికి బంగారం ధర పెరగడానికి ప్రధానంగా అంతర్జాతీయ మార్కెట్లే కారణమని చెప్పవచ్చు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచ దేశాల పైన సుంకాల పేరుతో అన్ని దేశాల పైన పన్ను బాదుడు మొదలుపెట్టారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యం పెద్ద ఎత్తున దెబ్బతిన్నది అని చెప్పవచ్చు. ఫలితంగా ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో తమ పెట్టుబడులను బంగారం వైపు తరలించడం ప్రారంభించారు. సాధారణంగా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి సాధనంగా చెబుతుంటారు.అంతర్జాతీయ మార్కెట్లలో ఎప్పుడూ ఒడిదుడుకులు ఏర్పడినప్పటికీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు తరలిస్తుంటారు. దీంతో పసిడి ఆభరణాల డిమాండ్ తో సంబంధం లేకుండా అంతర్జాతీయ మార్కెట్లలో బంగారం ధర పెరగడం ప్రారంభించింది. చైనా సెంట్రల్ బ్యాంకు సైతం పెద్ద ఎత్తున ముడి బంగారం కొనుగోలు చేసిన నేపథ్యంలో బంగారం డిమాండ్ భారీగా పెరిగిపోయి ధరలు కూడా ఒక్కసారిగా ఆకాశాన్ని తాకడం ప్రారంభించాయి. చరిత్రలో ఎప్పుడు లేని విధంగా బంగారం ధర ఒక ఔన్స్ 3000 డాలర్ల నుంచి 4000 డాలర్లకు ఈ ఏడా?ది పెరగింది. ఫలితంగా బంగారం ధర దేశీయ మార్కెట్లలో ఏకంగా 24 క్యారెట్ల 10 గ్రాములకు గానూ 1.30 లక్షల రూపాయలకు తాకింది. డాలర్ విలువ పుంజుకోవడం ద్వారా బంగారం విలువ కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా డాలర్ విలువ పెరగడానికి ట్రంప్ సర్కార్ చర్యలు తీసుకున్నట్లయితే బంగారం ధర కూడా తగ్గే అవకాశం ఉంటుంది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లు పెంచినట్లయితే, అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల యీల్డ్స్ రాబడి పెరుగుతుంది అప్పుడు ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను బంగారం వైపు నుంచి తరలించి అమెరికా జారీ చేసే ట్రెజరీ బాండ్ల వైపు పెడతారు. ఫలితంగా బంగారం ధర తగ్గే అవకాశం ఉంటుంది.రాజకీయ అస్థిరత, వాణిజ్య వివాదాలు, భౌగోళిక ఉద్రిక్తతల కారణంగా పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గు చూపుతారు. ఈ స్థాయిలో పెరుగుతున్న గోల్డ్ త్వరలోనే పతనం కానుందని అంటున్నారు,ఈ సంవత్సరం బంగారం ధరలు భారీగా పెరిగాయి. వార్షిక ప్రాతిపదికన బంగారం ధర దాదాపు 61 శాతం పెరిగింది, ఇది షేర్లు, బాండ్లు, ఇతర పెట్టుబడి సాధనాలతో పోలిస్తే పెట్టుబడిదారులకు అత్యధిక రాబడిని అందించే ఎంపికగా నిరూపితమైంది. అయితే, రాబోయే రోజుల్లో ఈ పెరుగుదల కొనసాగుతుందా లేదా బంగారం ధరలు తగ్గుతాయా అనే ప్రశ్న ఇప్పుడు మార్కెట్లో తలెత్తుతోంది. బ్యాంక్ ప్రకారం, వచ్చే ఏడాది బంగారం ధరలు భారీగా పడిపోయే అవకాశం ఉంది. ఈ సంవత్సరం బంగారం రికార్డు స్థాయికి చేరుకోవడానికి ప్రధాన కారణాలు భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత, ఆర్థిక అనిశ్చితి, డాలర్ బలహీనత, జూ వడ్డీ రేట్లలో మార్పులుగా భావిస్తున్నారు. స్పాట్ గోల్డ్ ఇప్పటివరకు అత్యధికంగా ఔన్సుకు వి4,225.69కి చేరుకుంది, ఆ తర్వాత 0.4 శాతం పెరిగి వి4,224.79కి చేరుకుంది.ప్రపంచ మార్కెట్లలో అనిశ్చితి లేదా సంక్షోభం ఏర్పడినప్పుడల్లా, పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తిగా బంగారంలో పెట్టుబడులు పెంచుతారు. రాయిటర్స్ ద్వారా ఉటంకించిన నివేదిక ప్రకారం, ఈ సంవత్సరం చివరి నాటికి బంగారం ధరలు ఔన్సుకు వి4,400 వరకు చేరుకోవచ్చు, అయితే 2026 జూన్ నాటికి ఇది వి4,600 చుట్టూ ఉండవచ్చు. అయితే, వచ్చే ఏడాది ద్వితీయార్థంలో ధరలు భారీగా తగ్గే అవకాశం ఉంది. రాజకీయ అస్థిరత, సుంకాల వివాదాలు, భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తత వంటి కారణాల వల్ల పెట్టుబడిదారులు ఇప్పటికీ బంగారం వైపు ఆకర్షితులవుతారు. 2026 మధ్య నాటికి వెండి ధరలు ఔన్సుకు వి57.50కి చేరుకోవచ్చని కూడా నివేదిక అంచనా వేసింది. అయితే, జూ ఫెడరల్ రిజర్వ్ కఠినంగా వ్యవహరిస్తే లేదా జూ ఆర్థిక వ్యవస్థ ఊహించిన దానికంటే మెరుగ్గా రాణిస్తే, దీనికి వ్యతిరేక ప్రభావం ఉండవచ్చు. బంగారం ధరలు తగ్గుతాయి.

# సింహపురిలో సైనికుల తగువలాటలు

నెల్లూరు, అక్టోబరు 17,

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. 2024 ఎన్నికలకు ముందు అప్పటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేనను వీడి వైసీపీలోకి వెళ్లడంతో అప్పటి నుంచి పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, సుజయ్ బాబు, నలిశెట్టి శ్రీధర్, వంటి నాయకులు తప్ప చెప్పుకోదగ్గ నాయకులెవరూ ఆ పార్టీలో లేకుండా పోయారు. దీంతో జనసేన పార్టీ ప్రభావం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పెద్దగా కనిపించేది కాదు. ఉన్న నాయకులే ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లోకి వస్తూ పార్టీని ఎంతో కొంత బలోపేతం చేయాలని ప్రయత్నించే వారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలోపేతం దిశగా ముందుకెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన నేతల వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. జనసేన నేత, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను టార్గెట్ చేసుకొని పార్టీలో మొదటి నుంచి ఉన్న నియోజకవర్గ ఇంచార్జ్‌లందరూ తిరుగుబాటు ఎగుర వేశారు. అజయ్ కుమార్ యాంటీ వర్గం అంతా ఏకమై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు.జిల్లాలో పార్టీని అజయ్ కుమార్ సర్వ నాశనం చేస్తున్నారని.. పార్టీని రోడ్డున పడేస్తున్నారని మండిపడుతున్నారు. తామందరం కష్టపడితే.. లాబీయింగ్ చేసి అజయ్ కుమార్ పదవి తెచ్చుకున్నారనేది ఆయన వ్యతిరేక వర్గం వాదన. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులందరినీ పక్కన పెట్టేసి తన వర్గానికి చెందిన కొత్త వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని అజయ్ కుమార్ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాక జనసేన నియోజకవర్గ ఇంచార్జిలకు పనులు చేయొద్దంటూ..మంత్రులకు, ఎమ్మెల్యేలకు అజయ్ కుమార్ సూచిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కృషి చేస్తే.. తమ కష్టాన్ని అధిష్టానం దగ్గర తాకట్టు పెట్టి అజయ్ కుమార్ నామినేటెడ్ పదవి తెచ్చుకుని ఇలా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాలో పార్టీ కోసం ఏనాడూ పని చేయకుండా, ఇప్పుడు పదవితో నెల్లూరుకు వచ్చి పార్టీలో గ్రూపులు కట్టి, గందరగోళానికి దారితీస్తున్నాడని ఫైర్ అవుతున్నారు. ఎన్నికల సమయంలోనే వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న గూడూరు వెంకటేశ్వర్లు సైతం అజయ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారట. జిల్లాలో పార్టీని నాశనం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు అప్ప ట్లో కలకలం రేపాయి. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అజయ్‌పై విమర్శలు వచ్చాయి.వేములపాటి అజయ్‌కుమార్ మొన్నటి వరకు కూడా రాజకీయాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి. ప్రభుత్వంలో జనసేన భాగమైనప్పటి నుంచి..నెల్లూరు జిల్లాలో అన్ని తానై వ్యవహరిస్తున్నారట. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ ఉంది. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరులో కూడా ఎంతో కొంత కార్యకర్తలు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అజయ్ కుమార్ మరొక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.పవన్ కల్యాణ్, నాగబాబు దగ్గరికి ఎవరినీ పోనివ్వకుండా..అంతా తానే అన్నట్లు అజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారట. ఇదే జనసేన పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న నేతలకు ఆగ్రహం తెప్పిస్తుందట. అజయ్ కుమార్‌ను కాదని ఎవరైనా పవన్ కల్యాణ్‌ను గానీ, నాదెండ్ల మనోహర్‌ను కానీ కలిస్తే వారిని దూరం పెట్టేలా వ్యవహరిస్తున్నారట. అందుకే నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో..జనసేన నియోజకవర్గ ఇంచార్జ్‌లంతా ఒక్కతాటిపైకి వచ్చి దుమ్మెత్తిపోస్తున్నారట.కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో..అజయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం చేయకుండా గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని మండిపడుతున్నారు. పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేయడం లేదట. సొంతంగా కార్యక్రమం చేసేవారిని సైతం అడ్డుకుని ఇబ్బంది పెడుతున్నారట. అజయ్ కుమార్ లాంటి వ్యక్తులు నెల్లూరు జనసేనలో ఉంటే పార్టీ ఎప్పటికీ బలోపేతం కాదని నేతలు అధి ష్టానానికి ఫిర్యాదు చేశారట. సింహపురి జన సైనికుల వివాదంపై పవన్ కల్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# అనంతలో రేమండ్ గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు

అనంతపురం, అక్టోబరు 17,

ఏపీలో మరో ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులతో వచ్చింది. రేమండ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో రెండు గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించనుంది. ఏరోస్పేస్ మరియు ఆటోమోటివ్ సెక్టార్లలో ఈ ప్రాజెక్టులు రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్నాయి. ఇవి 5,400 ఉద్యోగాలు సృష్టిస్తాయి, రూ.695 కోట్ల ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందనున్నాయి. రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్, ఆటో కాంపోనెంట్లలో తన వ్యాపారాలను విస్తరిస్తోంది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ఈ ప్రాజెక్టులకు ఇప్పటికే క్లియరెన్స్ ఇచ్చింది. మొత్తం రూ.943 కోట్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.695 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు ఇస్తుంది . ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ గుడిపల్లిలో, ఆటోమోటివ్ యూనిట్ టెకులోడు గ్రామంలో ఏర్పాటు కానున్నాయి ఏఐ మైని ప్రెసిషన్ టెక్నాలజీ కింద రూ.430 కోట్ల పెట్టుబడితో స్థాపిస్తారు. ఈ ప్రాజెక్టు 4,096 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పిస్తుంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ కింద 47 ఎకరాల్లో రూ.510 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతుంది. 1,400 ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టులు రేమండ్ గ్రూప్‌ను హై-ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటో మరియు ఏరోస్పేస్ కాంపోనెంట్లలో మరింత బలోపేతం చేస్తాయి. 2023లో మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్లో మెజారిటీ స్టేక్ కొనుగోలు చేసి, రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్‌లోకి అడుగుపెట్టింది. 1973లో స్థాపించబడిన మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ కాంపోనెంట్ల మాన్యుఫాక్చరింగ్‌లో బలమైన వారసత్వం కలిగి ఉంది. 2004లో ఏరోస్పేస్‌లోకి అడుగుపెట్టి,



గ్లోబల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్లకు మిషన్-క్రిటికల్ కాంపోనెంట్లు సరఫరా చేస్తోంది. ఏఐ మైని గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, హై-కాంప్లెక్సిటీ కాంపోనెంట్లు తయారీలో గ్లోబల్ ాఇఓబ , టియర్-ఎ సప్లయర్లకు విశ్వసనీయ పేరు. ఈ ప్రాజెక్ట్‌కు అనంతపురం ఎంపిక కావడంలో కీలక పాత్ర పోషించింది ంఖ ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు. టెక్స్‌టైల్ రాజు రేమండ్, ఇప్పుడు అనంతపురం నుంచి ప్రపంచానికి హై-టెక్ భాగాలను పంపించబోతున్నది. ఇది కేవలం ఒక వెయ్యికోట్ల పెట్టుబడి కాదు?ఇది ంఖ భవిష్యత్తుపై, మౌలిక సదుపాయాలపై, యువతపై రేమండ్ నమ్మకం. సాంప్రదాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊపునిచ్చే శక్తి, మరియు అనంతపురాన్ని దేశంలోనే ఒక ఏరోస్పేస్-ఆటోమోటివ్ హబ్‌గా తీర్చిదిద్దే శక్తివంతమైన అడుగుగా భావిస్తున్నారు.

# నైరుతి తిరోగమనం..

## ఈశాన్యపు ఆగమనంఆ జిల్లాలకు భారీ వర్ష సూచ

ముంబై, అక్టోబరు 17,

ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడు, కర్ణాటక, కేరళ పాండిచ్చేరిలో ప్రభావం చూపించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దక్షిణ కోస్తా తీరం వెంబడి 35-45కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఏపీలోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని సమాచారం.మరోవైపు తెలంగాణ లోని నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతోంది. అలాగే మరి కొన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి ఉరుములతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. కాగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల సమయంలో వాగులు, చెరువులు, కాల్వల దగ్గరికి వెళ్లరాదని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

# ఇక రాఘవరెడ్డే...



ఒంగోలు, అక్టోబరు 17

ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మాగుంట కుటుంబానికి మంచి పట్టుంది. మాగుంట కుటుంబం నుంచి వరసగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ 2024 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి గెలుపొందారు. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రకటనతో ఆయన వారసుడిని ఒంగోలు ప్రజలు ఎంతమాత్రం ఆదరిస్తారన్నది ఇప్పుడు ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం చరిత్ర చూస్తే టీడీపీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. మొత్తం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గానికి పద్దెనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. 1984లో టీడీపీ పార్టీ స్థాపించిన కొత్తలో బెజవాడ పాపిరెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో టీడీపీ నుంచి కరణం బలరాం కృష్ణమూర్తి గెలిచారు. మూడో సారి 2024 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపొందారు. అంటే టీడీపీ కంటే ఇక్కడ కాంగ్రెస్, వైసీపీలే ఎక్కువ సార్లు విజయం సాధించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో టీడీపీకి అవకాశం తక్కువ సార్లు దక్కింది. .. ఇక మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన హత్య జరిగిన తర్వాత మాగుంట సతీమణి పార్వతమ్మ 1996లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక 1998, 2004, 2009లో వరసగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2024 లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే వచ్చే ఎన్నికలలో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించడంతో ఇప్పుడు వైసీపీ నుంచి తిరిగి వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వైవీని తట్టుకుని యువకుడు మాగుంట రాఘవరెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తారన్నది చూడాలి.

పుట్టిన రోజు రిటైర్మెంట్

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వచ్చే ఎన్నికల నుంచి ఇక తాను పోటీ చేయనని ప్రకటించారు. ఒంగోలులో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయనీ ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ ఎన్నికల్లోనే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు ఆదేశాలతో తానే పోటీ చేశానని మాగుంట చెబుతున్నారు.మాగుంటకు ఇటీవల ఆరోగ్యం సరిగ్గా ఉండటం లేదు.గుండె ఆపరేషన్ కూడా చేయించుకున్నారు. అయితే ఆయన గత ఎన్నికల్లోనే పోటీ నుంచి వైదొలగాలనుకున్నారు. ఆయన కుమారుడ్ని లైన్ లోకి తీసుకు వచ్చారు. కానీ మాగుంట రాఘవరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాంలో జైలుకు పోవడంతో సీన్ రివర్స్ అయింది. అప్రూవర్ గా మారి ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారు కానీ.. ఎన్నికల సమయంలో ఆ వివాదం ఇంకా లైవ్ లోనే ఉంది. పైగా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. అందుకే మాగుంటతోనే పోటీ చేయించారు.మాగుంట సుబ్బరామిరెడ్డి ఒకప్పుడు ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో కీలకంగా ఉండేవారు. నక్సలైట్లు ఆయనను హత్య చేయడంతో మాగుంట శ్రీనివాసులరెడ్డి రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. వివాద రహితుడిగా పేరున్న ఆయన వైసీపీలో ఎంపీగా ఉన్న సమయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు.

# మాంస విక్రయాలకు కొత్త లైసెన్సింగ్ విధానం



ఏలూరు, అక్టోబరు 17

ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చికెన్ షాపులు, విక్రయాలకు సంబంధించిన అంశంపై ఒక నిర్ణయానికి వచ్చింది. చికెన్ విక్రయాల్లో అక్రమాలను అరికట్టేందుకు కొత్త లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చికెన్ వ్యాపారంలో పారదర్శకతను పెంచేందుకు లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా ప్రతి చికెన్ దుకాణానికి లైసెన్స్ తప్పనిసరి. ఈ లైసెన్సు ద్వారా కోళ్ల సప్లై చైన్ ను పూర్తిగా పర్యవేక్షించవచ్చు. పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? షాపుల యజమానులు ఎవరికి అమ్ముతున్నారు? అనే విషయాలను ట్రాక్ చేసేలా పక్కా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు తీర్మానం చేసింది. ఈ సమాచారాన్ని పక్కాగా నమోదు చేస్తారు.ఆహార రంగంలో చికెన్ అమ్మకాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అయితే చికెన్ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల విజయవాడలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో.. సంస్థ చైర్మన్ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పశుసంవర్ధక శాఖ కీలక అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రతి చికెన్ షాప్ కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాల్సిందేనని తీర్మానించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మాంసం దుకాణాల క్రమబద్ధీకరణ పై దృష్టి సారించింది. మున్సిపాలిటీలో మాంసం దుకాణాలపై అకస్మిక దాడులు చేసి అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. హోటల్సు రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించనుంది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా పౌల్ట్రీ లో కోళ్లు పెరిగేందుకు స్టెరాయిడ్లు ఎక్కువగా వాడుతారు. అలా వాడితేనే కోళ్ల ఎదుగుదల ఉంటుంది. వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. అయితే ఇకనుంచి స్టెరాయిడ్లు వాడకుండా ప్రభుత్వం తనిఖీలు ముమ్మరం చేయనుంది. స్టెరాయిడ్లు వాడిన కోళ్ల మాంసం తింటున్న వారికి అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయి. అందుకే వాటిని నియంత్రించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు చికెన్ షాపుల్లో వ్యర్థాలను చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టి.. ప్రజారోగ్యాన్ని ఇబ్బందిగా కలగకుండా వ్యర్థాలను సేకరించి సురక్షితంగా పారవేయాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు మాంస అభివృద్ధి సంస్థ ద్వారా మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఒక్కో మోడల్ దుకాణం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం విశేషం. మొత్తానికైతే చికెన్ దుకాణదారుడు కచ్చితంగా లైసెన్స్ తీసుకునేలా నిర్ణయం తీసుకోవడం మాత్రం ఆహ్వానించదగ్గ పరిణామం

# అనుమానస్పదంగా మృతి చెందిన సనాధుల వివేక్..

## గురుకుల పాఠశాల ఆవరణలో పరిశీలించిన అధికారులు

హుస్నాబాద్ అక్టోబరు 17

హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సనాదుల వివేక్ ఈ నెల 7న పాఠశాల ఆవరణలో అనుమానాస్పదంగా మృతి చెందగా, శుక్రవారం జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు, సభ్యులు పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సంఘటనపై జిల్లా కలెక్టర్, సీపీ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు,తో కలిసి ఏసీపీ సంబంధిత అధికారులు మరియు బాధిత తల్లితండ్రులను, తరగతి విద్యార్థులను విచారించారు. అనంతరం ఎస్సీ కమిషన్ డైరెక్టర్ జి. సునీల్ కుమార్ బాబు మీడియాతో మాట్లాడుతూ విచారణ నడుస్తుందని, పూర్తి నివేదిక ఇవ్వడానికి ఒక నెల రోజుల సమయం పడుతుందని, అదేవిధంగా సంఘటన స్థలాన్ని కలెక్టర్, పోలీస్ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందని అన్నారు.

అనుమానాస్పదంగా కనిపించిన ప్రతి విషయాన్ని పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని, విచారణ అనంతరం దోషులను నిర్ధారించి రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగానికి పలు ఆదేశాలను జారీ చేశామని, తీసుకునే చర్యలను గురించి వారంలోగా తెలియజేస్తామని తెలిపారు. అలాగే ఎక్కడైన లోటుపాట్లు ఉంటే తప్పకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, హుస్నాబాద్ ఆర్డీవో, డీఎస్పీ, మెడికల్ సూపరింటెండెంట్, విద్యాలయ ప్రిన్సిపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.


# రాధా... ఎందుకింత బాధ

విజయవాడ, అక్టోబరు 17



బెజవాడ నాయకుడు వంగవీటి రాధా రాజకీయంగా చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుంచి ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వంగవీటి రాధాకు ఎందుకో రాజకీయ పదవి దక్కడం లేదు. వంగవీటి రంగా కుమారుడిగా బలమైన కాపు సామాజికవర్గం నేతగా వంగవీటి రాధాకు సాధారణంగా పదవి వెతుక్కుంటూ రావాల్సి ఉంది. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అలా జరగడం లేదు. అందుకు కారణం కులం కార్డు ఇప్పుడు డైవర్ట్ అయిపోయిందంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో వంగవీటి రాధాను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన వర్గం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైసీపీ, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు మారిన వంగవీటి రాధాకు చివరకు పోటీ చేయడానికి కూడా స్థానం దక్కని పరిస్థితి నెలకొనడంతో ఆయన రంగా అనుచరుల్లో బాధ అంతా ఇంతా కాదు. వంగవీటి కుటుంబానికి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఒక పేరు ఉంది. రంగా పేరుతో పాటు ఆయన విగ్రహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రంగాను పేదల దేవుడిగా భావిస్తారు. కేవలం కాపు సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రంగాకు అన్ని కులాల నుంచి అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అది రివర్స్ అయిందంటున్నారు. రాధా కూడా పెద్దగా రాజకీయాలను పట్టించుకోకుండా తిరుగుతుండటం అనుచరులను కొంత అయోమయానికి గురి చేస్తుంది.. ఇక ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వంగవీటి రాధాను పిలిపించుకుని మాట్లాడారు. దీంతో వంగవీటి రాధాకు కూడా పదవి రెడీ అయిందన్న ప్రచారం జరిగింది. ఆయనను అందుకే లోకేశ్ పిలిచి మరీ మాట్లాడారంటున్నారు. వంగవీటి రాధా హైదరాబాద్ లో ఉంటే అమరావతికి పిలిచి పదవిపై లోకేశ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. గంట సేపు ఇద్దరి భేటీ కొనసాగింది. అయితే ఇటీవల వంగవీటి రాధా తన కుమార్తె వేడుకకు సందర్భంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ హాజరు కావడంతో టీడీపీ సోషల్ మీడియాలో కొన్ని నెగిటివ్ కామెంట్స్ కనిపించాయి. అయినా వంగవీటి రాధాను టీడీపీ వదులుకోదని, ఆయనకు పదవి గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు. చూడాలి ఏం జరుగుతుందో?

# ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్




విజయవాడ, అక్టోబరు 17

ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి .. అది నిజమైనదా కాదా తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో అమ్మే ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు అక్టోబర్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో-ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో-ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఇది బాటిల్ ఆథెంటిక్ కాదా, మాన్యుఫాక్చర్ డేట్, ఎక్స్‌పైరీ, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు చూపిస్తుంది. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మద్యం షాపుల లైసెన్స్ హోల్డర్లు స్కానింగ్ ప్రక్రియను అనుసరించకపోతే, లైసెన్స్ రద్దు, జరిమానాలు విధిస్తారు. ఇది రాష్ట్రంలోని 3,500కు పైగా మద్యం షాపులకు వర్తిస్తుంది. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా ఇంటిగ్రేట్ చేశారు. షాపుల్లో యుపిఐ/క్యూఆర్ కోడ్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు, కానీ ఇది క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సంబంధం లేదు. ఏపీలో ఇటీవల నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠా పట్టుబడింది. అందుకే ఈ యాప్ సాయంతో నకిలీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని నిర్ణయించారు. ఈ నిబంధనలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసింది. షాపుల్లో స్కానర్లు, ట్రైనింగ్ ఇస్తున్నారు. వినియోగదారులు యాప్ డౌన్‌లోడ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. ఇది బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపులను అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని అధికారులు తెలిపారు.

# లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్

విశాఖపట్నం, అక్టోబరు 17



ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ రావడం సంచలనంగా మారింది. ఇష్టం లేని వాళ్లు అదో నిరర్థక పెట్టుబడి అంటున్నారు. భారీ రాయితీలు ఇచ్చారని అంటున్నారు. ఎవరి వాదన వారు చెబుతున్నారు. కానీ ఆ పెట్టుబడి ఎంత ముఖ్యమైనదో.. ఇండస్ట్రీ గుర్తించింది. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను వారు చూస్తున్నారు. ఏపీలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు, ఏకో సిస్టమ్ ఏర్పాటు వంటివి ముందు ముందు పెట్టుబడుల వెల్లువకు కారణం కాబోతున్నాయని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో స్పష్టత ఉంది.ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పారిశ్రామిక వర్గాలకు మొదటి చాయిస్ గా మారింది. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. నిజానికి ఏపీకి రావాల్సిన అవసరం ఏ పారిశ్రామిక సంస్థకూ లేదు. ఎందుకంటే ఏపీకి మూడు వైపులా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఆ నగరాలు ఉన్న మూడురాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంతో ముందు ఉన్నాయి. వాటి వైపు వెళ్లకుండా.. ఏపీకే పరిశ్రమల్ని తీసుకురాగలగడం చిన్న విషయం కాదు. కానీ వైసీపీ హయాంలో అలాంటి సమస్యల్ని పరిష్కరించి ఏపీ పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకుంటోంది.ఏపీతో చర్చలు జరిపేందుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవర్గాలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతంలో చర్చలు జరిపిన ఫాక్స్ కాన్ వంటి సంస్థలు ఇప్పుడు తమ పెట్టుబడుల ప్రణాళికల్ని వేగవంతం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ కారణంగా అక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు పెద్ద ఎత్తున ఇతర సంస్థలూ ముందుకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ , యాక్సెంచర్ లాంటివే కాదు.. మధ్యస్థ ఐటీ కంపెనీలు కూడా పెద్ద ఎత్తున తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి.విశాఖలో నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సులో పాల్గొనే .. ప్రపంచప్రసిద్ధ పారిశ్రామిక వేత్తల సంఖ్య గూగుల్ పెట్టుబడి కారణంగా పెరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఐఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సు రాష్ట్ర పెట్టుబడుల చరిత్రను తిరగరాసే అవకాశం ఉంది. అందు కోసం చాలా కాలం నుంచే ప్రభుత్వం కసరత్తు చేస్తోందిదిదు సంవత్సరాల్లో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నారా లోకేష్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఎంవోయూలు చేసుకుని టైంపాస్ చేయాలని ఆయన అనుకోవడం లేదు. నేరుగా ఎగ్జిక్యూషన్ కే ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ప్రారంభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందుకే.. పెట్టుబడులు గ్రౌండింగ్ కోసం ఎదురు చూడాల్సిన పనిలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్ ఏపీని పెట్టుబడుల స్వర్ణధామంగా మార్చనుంది.

# బీసీల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ

## పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి అక్టోబరు 17

బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు తెలిపారు. శుక్రవారం ఆయన కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలోఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో



అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు. 18న జరిగే బందులో పెద్దపెల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందన రాలేదని తెలిపారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించిన ప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్ ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు. బిజెపి తీరు ఇలా ఉండగా, గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాల ని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు గాజనవేని సదయ్య, ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్లు, మార్కెట్ డైరెక్టర్లు మాజీ జడ్పీటీసీ లంక సదయ్యలు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దారి కనిపించకుండా పిచ్చి మొక్కలతో నిండిన కొండగట్టు అంజన్న మెట్ల దారి

## భక్తుల రాకపోకలకు ఇబ్బంది కలిగిన పట్టించుకోని ఆలయ అధికారులు

చొప్పదండి

భక్తుల ఆరాధ్య దైవం శ్రీ రాముని ఆంజనేయస్వామి ఆనవాల్లు కలిగి ప్రతి నిత్యం భక్తులతో పోటెత్తుతున్న కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు ఆలయ అధికారుల నిర్లక్ష్యం కల్లకు కొట్టినట్లు కనబడుతోంది. రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం చుట్టూ అడవి కొండలతో దట్టమైన చెట్లు పొదలతో ఉన్న తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని మల్యాల మండలం ముత్యం పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న భక్తుల కొంగు బంగారం కొండగట్టు ఆంజనేయస్వామి పుణ్య క్షేత్రం దర్శించడానికి తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి భక్తులు దైవదర్శనం కోసం ఆలయానికి తరలివస్తుంటారు.పురాతన సనాతన ధర్మం ఆనవాల్లు కలిగిన ఈ పుణ్యక్షేత్రం దర్శించుకోవడానికి వాహనాల రాకపోకలకు దొంగల మర్రి నుండి జే ఎన్ టి యు మీదుగా ప్రధాన దారి ఉన్నప్పటికీ భక్తుల



విశ్వాసం, నమ్మకం భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి కరీంనగర్ జిల్లా జగిత్యాల జిల్లా ప్రధాన రహదారిలోని కొండగట్టు స్టేజీపై వాహనాల ద్వారా వచ్చిన భక్తులు కొండగట్టు ఆంజనేయస్వామిని దర్శించుకోవడం కొరకు మెట్లదారిన కాలి నడకన నడిచి వెల్లాలనే కోరికతో వేలాది మంది భక్తులు మెట్లదారి నుండి నడిచి గుట్ట పైకి వెళతుంటారు. మెట్లదారి ప్రధాన ద్వారం నుండి పైకి ఎక్కడానికి గతంలో కొందరు దాతలు భక్తులు,ఆలయ అధికారులు మెట్లను నిర్మించినప్పటికీ మెట్లదారి వెంట నడవడానికి చుట్టూ పెరిగిన పిచ్చి చెట్లు,పగిలిన మెట్లతో ఇబ్బందిగా తయారు కావడమే కాకుండా విష పాములు, జంతువులు వస్తాయనే భయంతో చాలామంది భక్తులు నడవలేక పోతున్నారు. మెట్లదారి నుండి చివరి వరకు వెల్లినప్పటికి చివరగా దారి వెంట మలమూత్రాలతో దుర్వాసన వెదజల్లుతూ ఉండటం చూస్తుంటే ఆలయ అధికారుల నిర్లక్ష్య వైఖరి కనిపిస్తుంది అని పలువురు భక్తులు అంటున్నారు. కేవలం హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా మాత్రమే కొంత వరకు మరమ్మతులు చేపట్టి తర్వాత వదిలేస్తున్నారు.ఈ పరిస్థితిలో మెట్లదారి నుండి నడిచి గుట్ట పైకి వెల్లడానికి భక్తులు భయపడుతున్నారు.. కాబట్టి ఇప్పటికైనా ఆలయ అధికారులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని శాశ్వత మరమ్మతులు చేపట్టి దేవాలయ ప్రతిష్టను కాపాడి భక్తుల విశ్వాసం కోల్పోకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# తెలంగాణ మెడికల్ డివైసెస్ పార్క్: కేసీఆర్ దూరదృష్టికి నిదర్శనం : కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలోని సుల్తాన్పూర్ మెడికల్ డివైసెస్ పార్క్లో హ్యూవెల్ (ఊబీలివశ్రీ) సంస్థ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు (కేటీఆర్) ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో శాంత బయోటెక్ ఎండీ వరప్రసాద్ రెడ్డి , హ్యూవెల్ కంపెనీ ఎండీ, సిబ్బంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాన్ని వివరించారు. "మన దేశంలో 70, 8 నుంచి 80% మనం వాడే మెడికల్ పరికరాలన్నీ కూడా ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. అట్లా ఎందుకు ఉండాలి? మన దేశంలో ఎందుకు ఈ ఉత్పత్తులు కాకూడదు?" అనే ఆలోచనతో కేసీఆర్ ప్రభుత్వంలో ఈ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు చేయడం జరిగింది. మన దేశంలో ఉత్పత్తి అయితే ధర కూడా తగ్గి, సామాన్యుడికి ఇవన్నీ అందుబాటులోకి వస్తాయన్న ఉద్దేశంతోనే దీనిని ఏర్పాటు చేశామని కేటీఆర్ తెలిపారు.

పార్క్ ఏర్పాటుకు ముందు సుల్తాన్పూర్ ఏరియాలో స్టోన్ క్రషర్లు, మెటల్ క్రషర్లు, కొంత ఖాళీ జాగా తప్ప ఏమీ లేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు ఇక్కడికి వస్తే వేల మంది పని చేస్తుండటం, అనేక పరిశ్రమలు రావడం చూసి చాలా సంతోషం అనిపించిందని అన్నారు. ఇక్కడ జరిగిన పరిశోధనలు, ప్రవేశపెట్టిన ఉత్పత్తులు చూస్తే తనకు విశ్వాసం కలిగిందని తెలిపారు.

కోవిడ్ సమయంలో హ్యూవెల్ కృషికి కేటీఆర్ ప్రశంస

కోవిడ్ సమయంలో ఆర్టీపీసీఆర్ (ఖీఖఅఖీ) టెస్టుకు, కోవిడ్ కిట్లకు విపరీతమైన గిరాకీ, డిమాండ్ ఉండేదని, ఆ రోజుల్లో టెస్ట్ కిట్ కావాలంటే చాలా పెద్ద ఎత్తున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని కేటీఆర్ గుర్తు చేశారు. కానీ, హ్యూవెల్ సంస్థకు చెందిన శిశిర్, రచన, వారి బృందం మొత్తం కలిసి అప్పట్లో ?6,000 ఖర్చయ్యే ఒక టెస్ట్ ధరను కేవలం ?12కు తగ్గించామని చెప్పడం అద్భుతమని కొనియాడారు. పోర్టబుల్ ఆర్టీపీసీఆర్ కిట్ వంటి ఉత్పత్తుల ద్వారా ధరలు తగ్గించి సామాన్యుడికి మేలు చేసే పరిశోధనలు, కార్యక్రమాలు చేస్తున్నందుకు కేటీఆర్ హ్యూవెల్ బృందాన్ని అభినందించారు.

# గూగుల్ డేటా సెంటర్ రావడం గర్వించదగ్గ విషయం

తిరుపతి అక్టోబరు 17,

యువతకు ఉద్యోగాల కల్పన కోసం సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, డీసీఎం పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారు . గూగుల్ డేటా సెంటర్ రావడం గర్వించదగ్గ విషయమని తిరుపతి అర్బన్ డివల్పమెంట్ ఆథారిటీ (తుడా ) ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు. లోకేష్ మార్క్ తో గూగుల్ డేటా సెంటర్ రావడం విశేషం . విశాఖలో గూగుల్ సెంటర్ కు చుట్టుప్రక్కల కిలోమీటర్ల మేర అనేక అభివృద్ధి పనులు సాగుతాయి. ఉద్యోగ కల్పన ద్వారా రాష్ట్రాని 40 వేల కోట్ల పైన ఆదాయం సమకూరే అవకాశం ఉంది . టిసిఎల్ నుంచి యోగానంద కళాశాల వరకు 100 ఫీట్ రోడ్లు వేస్తాం. ఒక రాష్ట్రానికి అనేక సార్లు పీఎం మోదీ విచ్చేస్తున్నరు. ఎన్డీఏ కూటమికి ఎదురు ఉ ఒడదు? రాష్ట్ర ప్రజలకు ఆనందాన్ని అందించేది ఎన్డీయే కూటమే. మా ప్రభుత్వంలోనే పట్టుకున్నాం, మేమే కేసు పెట్టాం అని వైసీపీ చేస్తోంది. పిట్ ప్యాకెట్ కేసులనే సీరియస్ ఎంక్వయిరీ చేస్తారు. అలాంటిది కోట్లు కొల్లగొట్టిన రవికుమార్ ను ఎలా లోక్ అదాలత్ లో ఎలా రాజీ చేశారు. శ్రీవారి వద్ద తప్పు చేసిన వ్యక్తిని ఆ స్వామే శిక్షిస్తారు, ఇప్పుడు ఉన్న అధునాతన టెక్నాలజీ దగ్గర ఎవరు తప్పించుకోలేరు . ఇది పిటి కేసు కాదు? పెద్ద ఆర్థిక నేరం చేసిన వ్యక్తి కేసు . వైసీపీ పార్టీని, నాయకులని ఎవరు సీరియస్ గా తీసుకోలేదని అన్నారు.మేము భయట పెట్టాకే సిట్ విచారణకు ఆదేశాలు వచ్చాయి. ఆపరేషన్ స్వర్ణముఖి ప్రారంభించాం . ఇప్పటికే సర్వే నిర్వహిస్తున్నాం, పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేస్తాం . సర్వే అనంతరం రిపోర్ట్ ను మీడియా ముందు ఉంచుతాం. పేదవాడికి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకుంటామని అన్నారు.

# రసమయి ఫామ్ హౌస్ పై కాంగ్రెస్ శ్రేణుల దాడి

కరీంనగర్ అక్టోబరు 17,

మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అనుచిత వ్యాఖ్యలపై భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు, బెజ్జంకి మండలం గుండారం లో రసమయి ఫామ్ హౌస్ పై దాడికి దిగాయి. రసమయి ఫామ్ హౌస్ పై రాళ్లు రువ్వారు. ఫామ్ హౌస్ అద్దాలు ధ్వంసం చేసారు. పోలీసులు అడ్డుకుని పలువురిని అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బెజ్జంకి పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. రసమయి తీరుపై పై ఎమ్మెల్యే కవ్వంపల్లి మండిపడ్డారు. తనపై వ్యక్తిగత దూషణలు చేయడంతోనే పోలీసులకు పిర్యాదు చేశానని చెప్పారు. తన తల్లి రోడ్లు ఊడ్చే ఉత్తములను తయారు చేసింది. రసమయిలా చిల్లర వానిలా తయారు చేయలేదని అన్నారు. తాను అన్న మాటపై పోలీసుల ఫిర్యాదు చేసి చట్ట పరిధిలో చర్యలు తీసుకోనుంటివి. అలా కాకుండా ఫోన్ చేసి బూతు పురాణంతో కుటుంబ సభ్యులను దూషించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అమెరికా నుండి రా.. నీ సంగతి ఏంటో తేల్చుతా నని హెచ్చరించారు.

# లంచం తీసుకుంటూ దొరికిన డీఐజీ..

## రహస్య స్థావరంలో బయటపడ్డ ఆస్తుల గుట్టు!

ఛండీఘడ్, అక్టోబరు 17, (

రూ. 8 లక్షల లంచం తీసుకుంటుండగా ఓ డిఐజితో పాటు ఒక ప్రైవేట్ వ్యక్తిని సిబిఐ అరెస్టు చేసింది. అరెస్టయిన ఐపీఎస్ అధికారి 2009 బ్యాచ్ కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్గా విధులు నిర్వహిస్తున్నారు. డిఐజి ఇల్లు, ఇతర ప్రాంగణాలలో జరిగిన దాడులలో సిబిఐ అనేక విలాసవంతమైన వస్తువులను స్వాధీనం చేసుకుంది.సీబీఐ తెలిపిన ప్రకారం, తనపై నమోదైన ఎఫ్ఐఆర్ను పరిష్కరించేందుకు బదులుగా ఒక వ్యాపారవేత్త నుండి పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్ డిఐజి హర్చరణ్ సింగ్ భుల్లార్ రూ. 8 లక్షల లంచం డిమాండ్ చేశారు. తదుపరి పోలీసు చర్యలు తీసుకోకుండా ఉన్నాడని, చట్టవిరుద్ధమైన నెలవారీ చెల్లింపులు కూడా చేయాలని డిఐజి డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.బాధితుడి నుంచి ఫిర్యాదు అందిన తర్వాత అక్టోబర్ 16న సీబీఐ కేసు నమోదు చేసింది. చండీగఢ్లోని సెక్టార్ 21లో ఒక ఉచ్చును పన్నారు. నిందితుడి మధ్యవర్తి ద్వారా రూ. 8 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా పట్టుబడ్డాడు. ఈ ఉచ్చులో, ఫిర్యాదుదారుడు డీఐజీకి కాల్ చేశాడని, ఆ అధికారి డబ్బు అందుకున్నట్లు అంగీకరించారని, మధ్యవర్తి, ఫిర్యాదుదారుడిని తన కార్యాలయానికి పిలిపించారని సీబీఐ పేర్కొంది. ఆ తర్వాత సీబీఐ బృందం డీఐజీని ఆయన కార్యాలయం నుంచి అరెస్టు చేసింది.ఈ దాడిలో, సిబిఐ డిఐజి ఇళ్ళు, ఇతర ప్రాంగణాల నుండి భారీ మొత్తంలో నగదు, విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. వాటిలో దాదాపు రూ. 5 కోట్ల నగదు, 1.5 కిలోల బంగారం, ఆభరణాలు, పంజాబ్లోని ఆస్తులకు సంబంధించిన అనేక పత్రాలు, మెర్సిడెస్, ఆడి కార్లు, 22 ఖరీదైన గడియారాలు ఉన్నాయి. విదేశీ మద్యం సీసాలు, తుపాకులను కూడా స్వాధీనం చేసుకున్నారు.అదనంగా, ఇల్లు, ఇంటి ఆవరణ నుండి లాకర్ కీలు, 40 లీటర్ల విదేశీ మద్యం బాటిళ్లు, డబుల్ బ్యారెల్ గన్, ఒక పిస్టల్, ఒక రివాల్వర్, ఒక ఎయిర్ గన్ స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తి నుండి 2.1 మిలియన్ల రూపాయల నగదును కూడా సీబీఐ స్వాధీనం చేసుకుంది. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అక్టోబర్ 17న కోర్టులో హాజరుపరుస్తామని సీబీఐ అధికారులు తెలిపారు. మరిన్ని సోదాలు, దర్యాప్తులు కొనసాగుతున్నాయని సీబీఐ పేర్కొంది.

# అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు

న్యూఢిల్లీ, అక్టోబరు 17

అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రపంచ దేశాలన్నీ అమెరికాకే వ్యతిరేకంగా మారుతున్నాయి. మరోవైపు అన్నీ తమకే కావాలన్న స్వార్థంతో ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ప్రపంచంలో అరుదుగా లభించే ఎర్త్ మినరల్స్లో ఆధిపత్యం చెలాయిస్తున్న చైనాకు చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగా పావులు కదువుపుతున్నారు. చైనాపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. దీంతో చైనా కూడా ఎక్కడా తగ్గడం లేదు. అగ్రరాజ్యానికే సవాల్ విసురుతోంది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు వచ్చేలా ఉంది. చెనా తాజాగా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలు కఠినం చేసింది. ఈ లోహాలే ఆధునిక మిలిటరీ, సెమీకండక్టర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలకు ప్రాణాధారం. అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలు ఇప్పటి వరకు ఇవి ఎక్కువగా చైనాపై ఆధారపడ్డాయి. ఇప్పుడు బీజింగ్ పట్టుబిగించడంతో ఆ ఆధార వ్యవస్థే కదిలిపోయింది.రేర్ ఎర్త్ మెటల్స్లో నియోడియమియం, ప్రాసియోడియమియం, డిస్ప్రోస్యియం వంటి లోహాలు ప్రధానమైనవి. వీటితో జెట్ ఇంజిన్లు, క్షిపణి నియంత్రణ వ్యవస్థలు, రాడార్ సెన్సర్లు, మొబైల్ ఫోన్లు నిర్మించబడతాయి. ప్రపంచంలోని సుమారు 70% సరఫరా చైనాకు చెందిన గనుల నుంచే వస్తుంది. ఒక గనిలో ఉత్పత్తిని తగ్గించినా ప్రపంచ మార్కెట్లో ధరలు క్షణాల్లో పెరుగుతాయి.టెక్నాలజీ ఆధిపత్యం కోసం ప్రతిదశలో చైనాకు సవాలు విసిరిన అమెరికా ఇప్పుడు రేర్ ఎర్త్ సరఫరాలో బంధింపబడిన స్థితిలో ఉంది. మిలిటరీ సాధనాలు, జాతీయ రక్షణ పరిశ్రమల ఉత్పత్తి ఆలస్యమవుతోంది. టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాయి. కాని తక్షణ పరిష్కారం లేదు. దీంతో వాషింగ్టన్ మళ్లీ భారత్ వంటి మిత్రదేశాల సహకారం కోసం చూస్తోంది.అమెరికా గతంలో వాణిజ్య టారిఫ్లతో భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు ఆర్థిక పరిస్థితులు మారడంతో భారత్ సహకారం తప్పనిసరైంది. భారత్లోని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్లలో రేర్ ఎర్త్ ఖనిజ వనరులను అభివృద్ధి చేసే దిశగా ముందుకువెళ్తోంది. ఇది భారత్కు ద్విగుణ ప్రయోజనం. ఒకటి వ్యూహాత్మక చర్చల్లో ప్రాధాన్యం పెరగడం. రెండోది అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించగలగడం.చైనా "టెక్నాలజీ ఆయుధం"గా రేర్ ఎర్త్ను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో అమెరికా, యూరప్ తమ పరిశ్రమల్లో కొరతను ఎదుర్కొంటున్నాయి. గ్రీన్ ఎనర్జీ (ఇవి వాడే బ్యాటరీలు, టర్బైన్లు) ప్రాజెక్టులు మందగిస్తున్నాయి. టెక్ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. ఈ పరిణామాలు చైనా "సైలెంట్ వెపన్" ప్రభావాన్ని మరోసారి నిరూపిస్తున్నాయి.రేర్ ఎర్త్ యుద్ధం కేవలం మినరల్ సప్లై పోరు కాదు.. ఇది భవిష్యత్తు టెక్నాలజీ ఆధిపత్యంపై పోరాటం. చైనా ఒకే నిర్ణయంతో ప్రపంచ సరఫరా గొలుసును కుదిపేసింది. భారత్ వంటి దేశాలు ఇప్పుడు వ్యూహాత్మకంగా కొత్త అవకాశాల సరిహద్దులో నిలిచాయి.

# బుగులోని జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించాలి ఎమ్మెల్యే గండ్ర

జయశంకర్ భూపాలపల్లి. అక్టోబరు 17

బుగులోని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని



భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం జాతర, బ్రహ్మోత్సవాల నిర్వహణపై సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ, పోలీస్, సింగరేణి, వైద్య, ఆర్టీసీ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.శాసన సభ్యులు మాట్లాడుతూ, రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో నవంబర్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు జరిగే శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరకు వేలాదిమంది భక్తులు తరలివస్తారని, అందువల్ల అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం లేకుండా తాత్కాలిక మరమ్మతులు, రహదారి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. భక్తులు గుట్టపైకి ఎక్కడానికి అనువుగా ఎలాంటి ప్రమాదం వాటిల్లకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పరకాల, భూపాలపల్లి మరియు ఇతర డిపోల నుండి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అత్యవసర వైద్య కేంద్రాలు, 108 అంబులెన్స్లను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. భక్తులకు సురక్షిత త్రాగునీరు అందించేందుకు ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖ తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు.జాతర సమయంలో భక్తుల రద్దీ నియంత్రణకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక వాహనాలు సిద్ధంగా ఉంచాలని, అలాగే అటవీ శాఖ తమ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. శాఖల వారిగా చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు ఇవ్వాలని సూచించారు. సిసి కెమెరాల ద్వారా బందోబస్తు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలోఎస్పీ కిరణ్ ఖరే, అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సింగరేణి జీఎం రాజేశ్వర రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఆర్టీసీ డిఎం ఇందు, డివిజనల్ పంచాయతి అధికారి మల్లికార్జున్ రెడ్డి, దేవస్థానం చైర్మన్ రమణా రెడ్డి, దేవస్థానం ఈఓ బిల్ల శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండా పదవికి ఎసరు

హైదరాబాద్, అక్టోబరు 17,



కొండా సురేఖ మంత్రిపదవికి ఎసరు వచ్చింది. ఆమెను తప్పించేందుకు రంగం సిద్ధమైనట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులపై ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలతోపాటు కొండ సురేఖ కూడా సన్నిహితుల వద్ద ఇలాంటి కామెంట్స్ చేసినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా మొదటి నుంచి ఆమె వివాదాల్లో ఇరుక్కోవడం తర్వాత ప్రభుత్వం వాటిని సమర్థించుకోవడం సాధారణంగా మారింది. ఇప్పటి వరకు ఎక్కువ వివాదాల్లో ఇరుక్కున్న మంత్రిగా కొండా సురేఖ పేరు పొందారు. కేటీఆర్, నాగార్జున ఫ్యామిలీ ఇష్యూలపై మాట్లాడటం, తర్వాత ఓ ప్రైవేటు పార్టీలో మందు గురించి మాట్లాడటం, తోటి మంత్రులతో గిల్లికజ్జాలు, ఇలా వివిధ రకాలైన వివాదాల్లో ఇరుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు వెలుగు చూసిన వివాదం మరింత రచ్చకెక్కింది. ఎకంగా ఓ కంపెనీ ప్రతినిధులను గన్తో బెదిరించిన వ్యక్తికి వంతపాడుతూ కాపాడే ప్రయత్నం చేయడంతో ముఖ్యమంత్రి సీరియస్గా ఉన్నట్టు తెలుస్తోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. మొదటి నుంచి వివాదాల మంత్రిగా ఉన్న కొండా సురేఖపై మొత్తం మంత్రిమండలే గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే దీనిపై అధినాయకత్వానికి ఫిర్యాదు చేసి తప్పించాలని చూస్తున్నారు. బుధవారం నుంచి ఓఎస్డీ చుట్టూ రాజుకున్న వివాదంలో ఆమె కుమార్తె చేసిన కామెంట్స్ మరింత కాక రేపాయి. ఏకంగా టెండర్ల పేర్లతో, సెటిల్మెంట్ల పేర్లతో దోపిడీ జరుగుతుంది అని సిట్టింగ్ మినిస్టర్ కూతురే కామెంట్స్ చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. సీఎం అనుచరుడు రోహిణ్ రెడ్డి దందాలు చేస్తున్నారని, సీఎం బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి గురించి, రేవంత్ అంతర్గత విషయాలపై సుస్మిత బహిరంగంగా మీడియా ముందు విమర్శలు చేశారు. వీటన్నింటిపై గుర్రుగా ముఖ్యమంత్రి ఇంకా కొండా సురేఖను కొనసాగిస్తే వాటికి సమ్మతించినట్టు అవుతుందని భావిస్తున్నారట. అందుకే ఆమెను తప్పించేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. మేడారం పనుల టెండర్లతో మొదలైన వివాదం ఇప్పుడు మరింత పీక్స్ వెళ్లింది. అప్పటి నుంచి ముఖ్యమంత్రి మీటింగ్స్కు కొండా సురేఖ దూరంగా ఉంటున్నారు. ఇవాళ కేబినెట్కు వస్తారో రారో కూడా తెలియడం లేదు. అందుకే ఇంత గ్యాప్ వచ్చిన తర్వాత టీంగా పని చేయడం కష్టమని సీఎం సన్నిహితులు చెబుతున్నారు. కొండా సురేఖను తప్పించేందుకు అధిష్ఠానం ఓకే చెబుతుందా లేదా అన్నది మాత్రం అనుమానంగా ఉంది. అసలే బీసీల కోసం పోరాడుతున్న పార్టీగా ఎస్టాబ్లిష్ అవుతున్నారు. ఈ టైంలో ఓ బీసీ మహిళను తప్పిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయనేది బేరీజు వేసుకుంటున్నారు. దీనికి కౌంటర్గా ఏం చేయాలనే విషయంపై చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అసలే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, మరోవైపు లోకల్ బాడీ ఎన్నికల వేళ కొండా సురేఖపై తీసుకునే నిర్ణయం పార్టీకి ఇబ్బంది లేకుండా ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. అసలే కోర్టు వివాదాలతో బీసీ సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు నిరసనలు చేపడుతున్నారు. ఈ టైంలో ఈ నిర్ణయం తీసుకుంటే వచ్చే పరిణామాలపై సమాలోచనలు జరుపుతున్నారు. సురేఖతో పార్టీ పెద్దలు మాట్లాడి ఆమెకు స్వతహాగా తప్పుకునేలా కూడా ఒప్పించే ఛాన్స్ ఉందని అంటున్నారు. తనపై తన అనుచరులపై ఆరోపణలు వచ్చినందుకు అవి నిర్ధారణ అయ్యే వరకు పదవికి దూరంగా ఉంటానని చెప్పే ఆస్కారం లేకపోలేదని, దీని వల్ల రెండు వర్గాలను కూల్ చేసినట్టు అవుతుందని కూడా పార్టీలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది.

===========

## జీవ వైవిధ్య సంరక్షణ తోనే మానవ మనుగడ

జనాభా పెరుగుదల అభివృద్ధి పేరున వనరులను మితిమీరి వినియోగించడం విచక్షణా రహిత పారిశ్రామికీకరణ ఆధునిక' సాంకేతిక విజ్ఞానం వినియోగించిన ఫలితంగా జీవ వైవిధ్య పరిరక్షణ ఒక సంక్లిష్ట సవాల్ గా పరిణమించింది. భారీ ప్రాజెక్టుల నిర్మాణం పరిశ్రమల ఏర్పాటు కొరకు అడవుల నరికివేత యథేచ్ఛగా గనుల తవ్వకం ' ప్రణాళికా రహిత నగరీకరణ అణువిద్యుత్ కేంద్రాలు' ప్లాస్టిక్ వినియోగం 'వ్యవసాయంలో మితిమీరి వాడుతున్న రసాయనిక ఎరువులు క్రిమిసంహారక మందుల వినియోగం మొన్నగు తదితర అంశాలు జీవవైవిధ్యాన్ని దెబ్బ తీస్తున్నాయి . ఫలితంగా భూమి పైజీవిస్తున్న కోట్లాది జీవరాశుల్లో మూడింట రెండువంతులు అంతరించె ప్రమాదం ఉందని సర్వేలో తేలింది. ప్రకృతి మానవ శ్రేయస్సు ప్రకృతి మానవాళికి జీవనాధారం మానవ ఆరోగ్యం' ఆహారం' ఆర్థిక వ్యవస్థ' అభివృద్ధి 'శ్రేయస్సు ప్రకృతి పైఆధారపడి ఉంది.జీవ వైవిధ్యం ప్రపంచీకరణ కర్పోరేటీకరణ ప్రభావం వల్ల ప్రకృతి సంక్షోభంలో పడింది.తత్ఫలితంగా ప్రపంచములో 80 లక్షల వృక్ష 10 లక్షల జంతుజాతులు అంతరించి పోయే ప్రమాదం వుందని అంతర్జాతీయ పరిశోధనలు వెల్లడిస్తున్నాయి.జీవ వైవిధ్యం సుస్థిర జీవనోపాధి పర్యావరణ రక్షణ పేదరిక నిర్మూలన సుస్థిర జీవనోపాధి సమాన అభివృద్ధి సాధించాలంటే జీవ వైవిధ్యం బహుముఖ పాత్ర పోషిస్తుంది. మే 22 న అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం జరుపాలని ఐక్యరాజ్య సమితి నిర్ణయించిందిమానవాళి మనుగడ బి జీవ వైవిధ్యం మానవాళి మనుగడ ప్రకృతి 'పర్యావరణం జీవవైవిధ్యం మీద ఆధార పడి ఉంది. భూగోళం పై ఉన్న వివిధ జీవుల మధ్య ఉన్న భేదాన్ని జీవవైవిధ్యం అంటారు.నేడు మన భూమి పైఅనేక మిలియన్ల వివిధ జాతుల మీద జీవవైవిధ్యం సుమారు3.5 బిలియన్ సంవత్సరాల పరిమాణం. మన జీవన శైలితో పర్యావరణ కాలుష్యము పెరిగి భూగోళంవేడెక్కిపోతుంది .దాదాపు 20 ఏళ్ళలో ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలు 150 శాతం మేర పెరిగాయని పర్యావరణ పరిశోధకులు వెల్లడించారు. వాతావరణ భూ భౌతిక వైపరీత్యాల వల్ల13 లక్షల మంది మరణించారు. సముద్ర మట్టాలు సాగరాల ఆమ్లత పెరుగుతుంది. రికార్డ్ స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగి దాదాపు 10 లక్షల మొక్కలు జీవజాతులు కనుమరుగయ్యే స్థితి పొంచి వుంది.

భూమి ఏర్పడి 350 కోట్ల సంవత్సరాలు అయ్యింది. ప్రపంచ వ్యాప్తంగా కోటి40 లక్షల జీవ రాశులు ఉన్నాయి. వీటిల్లో 80లక్షలు మాత్రమే గుర్తించాం. మన దేశంలో కేవలం17 లక్షల జీవరాశుల సమాచారం మాత్రమే వుంది. ప్రపంచ వ్యాప్తంగా అధిక వృక్ష' జల జీవరాశులు ఉన్నదేశాల్లో భారత్ 12 వ స్థానంలో వుంది. ఇప్పటికీ మన దేశంలో జీవ వైవిధ్యం పై 60 శాతం మంది ఆధారపడి జీవిస్తున్నారు. ప్రభుత్వాలు అవలంబించిన విధానాల వల్ల గత దశాబ్దాలలో దేశంలో 50 శాతం పైగా అడవులు 70 శాతం పైగా జల వనరులు తగ్గిపోయినాయి.దీనితో జీవవైవిధ్యం దెబ్బతిని ఎన్నో జాతులు అంతరించి పోతున్నాయి. పిచ్చుక ప్రతి ఇంటిలో కనిపించేది రాను రాను అవి కనుమరుగై పోతున్నాయి.

జీవులన్ని బతకాలి భూమి పైఉన్న ప్రాణులన్నీ బతకాలి మిగతా ప్రాణుల మీద జీవవైవిధ్యం ఆధరాడి వుంది. అన్ని ప్రాణులకు ఆహారం దొరకాలంటే జీవులన్నీ బతకాలి జివవైవిధ్యం నిలవాలి.ధురాశ లాభాపేక్ష జీవవైవిధ్యంమహాత్మాగాంధీ .చెప్పినట్లు మనిషిలో దురాశ లాబాపేక్ష వల్ల ప్రకృతి విధ్వంసానికి గురిఅవుతుంది. లాభాల వేటలో పర్యావరణానికి హాని చేసే పారిశ్రామిక ఉత్పత్తులకు పారిశ్రామిక వేత్తలు పాల్పడటం కొనసాగుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో వన్యప్రాణుల వేట గ్రామీణ ప్రాంతాలలో పంటల రక్షణ కొరకు రైతులు వాడుతున్న కరెంటు కంచెలు' వేటగాళ్లు విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసి వన్య ప్రాణులను వేటాడుతున్నరు. మైనింగ్ 'క్వారీ పేలుళ్ల వల్ల వన్య ప్రాణులు మరణిస్తూన్నాయి. అడవుల నరికి వేత అక్రమ కలప రావాణా వల్ల జీవ వైవిధ్యం దెబ్బతింటుంది.

అంతరించి పోతున్న బి జీవ జాతులు అడవుల్లో వన్య ప్రాణుల వేట 'సముద్రాలలో జలచరాలు వేటాడటం చిత్తడి నేలలు మాయంకావడం వల్ల జీవ వైవిధ్యం ప్రమాదంలో పడింది. నేటి వరకు భూమి మీద 14.36 లక్షల జాతులకు చెందిన జీవరాశులు ఉన్నట్లు గుర్తించారు.ప్రతి యేటా 1.6 కోట్ల ఎకరాలలో అడవులు అంతరిన్స్తున్నయి. 20 వేల జాతులు కనుమరుగవుతున్నాయి.75 శాతం పంటలు' 24 శాతం క్షీరదాలు '12 శాతం పక్షి జాతులు అంతరించే దశలో వున్నాయి. ప్రపంచ భూభాగంలో 2.4 శాతం భూభాగం వున్న భారత దేశం లో జీవవైవిధ్యం 8.1 శాతం.వుంది. జీవవైవిధ్యం రక్షణలో ప్రభుత్వ నిర్లక్ష్యం రాజ్యమేలడం శోచనీయం.

పర్యావరణ చట్టాలు అమలు

భారత రాజ్యాంగ అధికరణ 48(ఏ) ప్రకారం ఆదేశిక సూత్రాల్లో పేర్కొన్న పర్యావరణ పరిరక్షణ చట్టా లను ప్రభుత్వం అమలు చెయ్యాలి. ప్రకృతి పర్యావరణానికి నష్టం జరిగితే పౌరులు ప్రభుత్వానికి తెలియచేయాలి.

పర్యావరణ రక్షణ సామాజిక బాధ్యత రాజ్యాంగం లోని 21 వ అధికరణం ప్రతి పౌరునికి జీవించే హక్కును ఇచ్చింది. జీవించే హక్కు బాగంగా మంచి గాలి నీరు ఆరోగ్యకరమైన వాతావరణం లో బతికే హక్కు కూడా వుంది. పౌరులు పరువరణ రక్షణ తమ విధిగా సామాజిక బాధ్యత గా గుర్తించాలి.ఆదివాసీల సంస్కృతి రక్షణ జీవ వైవిధ్యం భారత దేశములో 53 మిలియన్స్ ఆదివాసీలు కొండ జాతి గిరిజనులు నివసించే ప్రాంతాలలో జీవ వైవిధ్యం రక్షణ వారి సంస్కృతిలో భాగమైంది. దేశంలో 53 తెగలు వున్నాయి. అరుణాచల్ ప్రదేశ్ మేఘాలయ' మిజోరం 'నాగాలాండ్ ప్రాంతాలలో 80 శాతం గిరిజనులు ఉన్నారు' అక్కడ జీవవైవిధ్యం ఎక్కువగా వుంది.

జీవన శైలి లో మార్పులు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమిష్టిగాపారిశ్రామిక కాలుష్యాన్ని అరికట్టే చర్యలు చేపట్టాలి. 1)జీవావరణం పర్యావరణం ప్రకృతి రక్షణ మధ్య సంతులిత విధానాలను అమలు చెయ్యాలి.

2)ప్రజలు జంతువులను పక్షులను మొక్కలను రక్షించాలి. 3)జంతు చర్మాలతో తయారుచేసిన వస్తువులను వాడకూడదు. 4)ప్రభుత్వం అభివృధి పేరుతో ఒక చెట్టును నరికితే 10 చెట్లు నాటాలి.అన్న నిబంధనను కచ్చితంగా అమలు చెయ్యాలి. 5)జీవ వైవిధ్య వనరుల.పరిరక్షణలో పౌరులు అందరూ భాగస్వాములు కావాలి

జీవ వైవిధ్యాన్ని రక్షించే చర్యలు

1)అటవీ వినాశనాన్ని అరికట్టాలి

2).ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి

3)ప్రకృతి సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి.

వ్యవసాయంలో ఎరువులు' పురుగు మందులు వాడకాన్ని నిషేధించాలి.

4)నేల కాలుష్యాన్ని భూమి కోతను అరికట్టాలి

5)పారిశ్రామిక వ్యర్థాలను అరికట్టాలి

ఘన ద్రవ వ్యర్థాలను విచ్చల విడిగా పారవేయడం అడ్డుకోవాలి

6) ప్రజలు జంతువులను వణ్య ప్రాణులను వేటాడం వేయడం మానుకోవాలి. వన్య ప్రాణుల రక్షణ చట్టాల పట్ల అటవీ అధికారులు గ్రామీణులకు అవగాహన కలిగించాలి.

జీవవైవిధ్యాన్ని పాఠ్యాంశంలో చేర్చాలి కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానంలో బాగంగా జీవవైవిధ్యాన్ని పాటశాల 'కళాశాల స్థాయిలో పాఠ్యాంశంగా చేర్చి విద్యార్థులకు జీవవైవిధ్యం మీద

ప్రాజెక్టులు 'పరిశోధన చేసేట్లు విద్యా ప్రణాళికలు రూపొందించి అమలు చెయ్యాలి.

జీవ వైవిధ్యం కళా రూపాల్లో అవగాహన ప్రభుత్వం జానపద కళలు' వీధి నాటకాలు వివిధ కళారూపాలను ప్రదర్శించి గ్రామీణులకు పర్యావరణ పరిరక్షణ కాలుష్య నివారణ చట్టాల మీద జీవవైవిధ్యం పట్ల అవగాహన కలిగించాలి.

జీవ వైవిధ్యం రక్షకులకు అవార్డ్స్ ఇవ్వాలి జీవవైవిధ్య పరిరక్షణకు ప్రకృతి 'పర్యావరణ రక్షణకు పాటుపడుతున్న.వారికి సంస్థలకు వ్యక్తులకు ' ప్రభుత్వం అవార్డ్స్ ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాలి.

జీవవైవిధ్యం మీద శిక్షణ ప్రభుత్వం స్వచ్ఛంధ సంస్థలకు సామాజిక సేవ సంస్థలకు మహిళా సంఘాలకు యువజన సంఘాలకు పర్యావరణ పరిరక్షణ వాతావరణ కాలుష్యం నివారణ ప్రకృతి రక్షణ చట్టాల మీద జీవవైవిధ్యం మీద శిక్షణ శిబిరాలు చైతన్య సదస్సులు నిర్వహించాలి

# సమస్యల సుడి గుండంలో "వృద్ధ భారత్"

## (వృద్ధుల రక్షణకు చట్టాలే సాధనం)

మానవ సమాజంలో అనుభవం ' జ్ఞానం ' వారసత్వ సంపదను' సంస్కృతిని భవిష్యత్ తరాలకు అందించే సమూహమే వృద్ధులు . మన దేశములో 60 యేళ్లు పైబడిన వారిని వృద్ధులు/ సీనియర్ సిటిజన్స్ అంటారు. మానవ జీవితంలో వృద్ధాప్యం అనివార్యమైన తప్పించుకోలేని దశ .ఈ వాస్తవాన్ని విస్మరించి అనేక కుటుంబాలు సమాజం వృద్ధులను భారంగా భావిస్తూ అనేక రకాలుగా వేధిస్తున్నారు.

వృద్ధులు వేదింపులు సామాజిక వేత్తల ఆందోళన

వృద్ధుల పై వేధింపులు ప్రపంచ వ్యాప్త సమస్య .అభివృద్ధి చెందిన 'అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వృద్ధుల అనాదరణ 'వేదింపులు వారిపై జరుగుతున్న పలురకాల హింస జటిల సామాజిక సమస్యగా పరిణమించిందని సామాజిక వేత్తలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఐ'రా'స వృద్ధుల సంక్షేమం చట్టాలు

.ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తన66/127 తీర్మానంద్వారా జూన్15 ను వృద్ధులపై జరిగే వేదింపులు ఖండిస్తూ సభ్య దేశా లప్రభుత్వాలు వృద్ధుల సంక్షేమం సంరక్షణ కొరకు

సమగ్రమైన చట్టాల అమలు చేయాలని

సూచించింది. ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ వృద్ధుల దుర్వినియోగం నిర్లక్ష్యం పై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించింది. వృద్ధుల పై వేధింపులు ప్రతి , సమాజంలో సామాజిక లక్షణ మైంది.దానిని గుర్తించక పోవటం విచారకరం. వృద్ధులు కుటుంబ సభ్యుల పరువు పోతుందనే భావముతో తమపై జరిగిన వేదింపులు బయటకు చెప్పలేక పోతున్నారు.

ఎద్దల నిర్లక్ష్యం రకాలు

పెద్దల దుర్వినియోగం వివిధ రూపలలోవుంది . వృద్ధులను ప్రస్తుత సమాజం అనుత్పాధక వర్గంగా' భారంగా భావిస్తూ అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు.సామాజిక' ఆర్థిక ఆరోగ్య నిర్లక్ష్యం వృద్ధులకు శాపంగా పరిణమించింది.వృద్ధులకు ఆహారం ఔషధాలు' భద్రత లేక పోవడం ఉమ్మడి

కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్ల వృద్ధులు అనాధలుగా మారుతున్నారు. కొండంత భలగం ఉన్న వృద్ధులను ఆదుకొనే వారు కరువైనారు. పౌష్ఠికాహారం

పరిశుభ్రత 'సహాయం సకాలంలో వైద్య ఆరోగ్య చికిత్స లాంటి ప్రాథమిక అవసరాలు వారికి అందుబాటులో లేక పోవడం. వృద్ధులను బెదిరించడం అరవటం ' తిట్టడం కొట్టడం మొన్నగు సమస్యలు ఎదుర్కొంటున్నారు. వృద్దులు ఎదుర్కొంటున్న ఆర్థిక' ఆరోగ్య సామాజిక 'సాంస్కృతిక సమస్యలను గుర్తించడం వృద్ధుల మీద జరుగుతున్న హింస నివారణ మీద చర్చలు సమావేశాలు నిర్వహించి వృద్ధుల సంక్షేమం పునరావాసం హక్కుల రక్షణకు ప్రభుత్వాలు విధానాలు రూపొందించాలి.

ప్రభుత్వాలు బడ్జెట్ కెటాయింపులో సంపద పంపిణీలో వృద్ధుల అభివృద్ధి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఉచిత వైద్య సేవలు 'రావాణా సౌకర్యం కల్పించాలి .

ఐ'రా'స వృద్ధుల నిర్లక్ష్యం మానవ హక్కుల సమస్య

ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ కార్యాచరణ ప్రణాళిక పెద్దల దుర్వినియోగాన్ని మానవ హక్కుల సమస్యగా పెర్కోవడం గమనార్హం

ప్రపంచములో వృద్ధుల సంఖ్య

2030 నాటికి ప్రపంచ వృద్ధుల జనాభా 1.4 బిలియిన్స్ కు చేరుతుందని అంచనా వేయబడింది . జనాభాలో 4 నుండి 6 శాతం వృద్దులు ఏదో ఒక రకమైన దుర్వినియోగానికి గురి అవుతున్నారని పలు సామాజిక ఆర్థిక ఆరోగ్య సర్వేలు వెల్లడిస్తున్నాయి

భారత దేశం వృద్ధుల గణాంకాలు

జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో వృద్ధుల జనాభా 1951 బి 1991 సం" రాల మధ్య 20 మిలియన్లు ఉండగా 1991- 2001 సం" రాల మధ్య 57 మిలియన్లకు పెరిగింది. 2050 నాటికి

వృద్ధుల సంఖ్య దాదాపు 324 మిలియన్ల కు పెరుగుతుందని అంచనా ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో వృద్దులు వున్న దేశంగా భారత దేశం" వృద్ధాప్య దేశం" అనే గుర్తింపు పొందింధి.2001 గణాంకాల ప్రకారం 75 శాతం మంది వృద్దులు గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్నారు వృద్ధుల్లో 48.2 శాతం మహిళలు వీరిలో55 శాతం మంది వితంతువులు మొత్తం 73 శాతం మంది వృద్దులు నిరక్షరాస్యులు శారీరక శ్రమపై ఆధారపడిన వారు.రెక్కాడితే డొక్కాడని స్థితిలో జీవితాలను సాగదీస్తున్నారు .మూడింట ఒక వంతు మంది దారిద్ర్య రేఖ కింద జీవిస్తున్నారని నివేదికలో తేలింది. 66 శాతం మంది వృద్దులు తగిన ఆహారం దుస్తులు నివాసం లేకుండా దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపు తున్నారు. 90 శాతం మంది ప్రైవేట్ అసంఘటిత రంగానికి చెందిన వారు సాధారణ ఆదాయ వనరులు లేవు.కనీస అవసరాలు తీర్చుకోలేని దుర్భర పరిస్థితుల్లో జీవితాలు గడుపు తున్నారు.

వైద్య ఆరోగ్య సౌకర్యాలు పెరిగిన సగటు జీవితాలం

భారత దేశములో 60 యేళ్లు వయసుపైబడిన వృద్ధుల సంఖ్య దాదాపు 17 కోట్లు వీరిలో 71 శాతం గ్రామాల్లో29శాతం.పట్టణాలలో నగరాలలో నివసిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు మన దేశంలో ప్రజల సగటు జీవిత కాలం 32 సంవత్సరాలు దేశంలో ఆధునిక వైద్య ఆరోగ్య సౌకర్యాలు ఆదునిక చికిత్స విధానాలు అందుబాటులోకి వచ్చాయి. పౌష్ఠికాహారం ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. జీవన ప్రమాణాలు మెరుగుపడటం వల్ల నేడు ప్రజల సగటు జీవిత కాలం 70 ఏళ్ళకు పెరిగింది.

దేశంలో వృద్ధులు సమస్యలు

వృద్ధులు అనేక ఆరోగ్య 'ఆర్థిక మానసిక 'సామాజిక సమస్యలను ఎదుర్కుంటున్నారు. దేశంలో వృద్దులు దంద్వ వైద్య సమస్యలతో బాధపడుతున్నారు అనగా సంక్రమించే మరియు నాన్ కామ్యునికేబుల్ వ్యాధులతో బాధ పడుతున్నారు . 70 శాతం కంటి చూపు సమస్య16 శాతం వినికిడి సమస్య46 శాతం గుండె జబ్బులు21 శాతం మధుమేహం 12 శాతం నిద్రలేమి ఒత్తిడి మానసిక సమస్యలతో బాధపడుతున్నారు.

రోగ నిరోధక శక్తి క్షీణత వయసు సంభందిత శారీరక మార్పులు అంటువ్యాధులు క్షయ లాంటి వ్యాధులను వృద్దులు ఎదుర్కుంటున్నారు . శ్వాస కోశ రుగ్మతల వల్ల 10 శాతం మరణాలకు కారణమవుతున్నాయి.81 శాతం వృద్దులు ఆధునిక సమాజములో పెరుగుతున్న ఒత్తిడి మానసిక సమస్యలు ఎదుర్కొంటున్నారు.77 శాతం మంది అత్తగారు కోడళ్ళ మధ్య విబేధాలు ఉన్నట్లు సర్వేల్లో తేలింది.

వృద్ధులు మానసిక ఒత్తిడి

ఒంటరిగా జీవిస్తున్న వృద్ధులు9 శాతం ఉన్నారు. హెల్ప్ ఏజ్ ఇండియా చేసిన సర్వే ప్రకారం47 శాతం.వృద్ధులు తమ ఆర్థిక ఆరోగ్య అవసరాల కోసం తమ సంతానం మీద ఆధారపడి జీవిస్తున్నారు.37 శాతం ప్రభుత్వం అందించే పెన్షన్స్ మీద ఆధారపడి జీవితాలను నెట్టుకొస్తున్నారు.వృద్ధుల్లో సగం మంది తీవ్ర మానసిక ఒత్తిడి తో జీవితాలను గడుపుతున్నారు. ఉద్యోగ రీత్యా పిల్లలు ఒక చోట వృద్దులు మరొక చోట విదేశాల్లో కొలువులు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వచ్చినప్పుడు చూసే వారు లేక ఆదరించే.వారు లేక మానసికంగా కుంగి పోతున్నారు.

ప్రపంచీకరణ విదేశీ మోజు

పారిశ్రామికీకరణ పట్టణీకరణ ప్రపంచీకరణ కార్పొరేటీకరణ సాంకేతిక అభివృద్ధి ఆధునిక చదువులు యువత సంఖ్య అధికంగా ఉండడం విదేశీ చదువు విదేశీ కొలువు పై మోజు ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం వల్ల దేశ జనాభాలో 12 శాతం ఉన్న వృద్ధుల్లో మహిళలు పురుషులు వృద్ధాశ్రమాల్లో జీవిస్తున్నారు.

వృద్ధులు కుటుంబ సభ్యుల నిరాదరణ

కుటుంబ సభ్యుల నిరాదరణ వేదింపులు నిర్లక్ష్యం వృద్దులకు నిత్యకృత్యం కావటం సామాజిక లక్షణంగా దాపురించింది.

రాజ్యాంగ హక్కులు చట్టాలు అవగాహనలి

వృద్ధుల సంరక్షణ కొరకు చట్టాలు పలు పథకాలు రాజ్యాంగ పరమైన హక్కులు ఉన్నాయి. రాజ్యాంగంలోని 41 ' 46 ప్రకరణలు వృద్ధుల సౌకర్యం గురించి తెలియచేస్తున్నాయి. భారతీయ హిందూ వివాహ చట్టం1956 లోని 20 వ సెక్షన్ వృద్ధుల తల్లి తండ్రుల సంరక్షణ బాధ్యత గురించి చెబుతుంది. సి'పి'సి లోని 125 వ సెక్షన్ తల్లి తండ్రులు తమ సంతానం నుండి జీవనభృతి కోరవచ్చు. వృద్ధులు తల్లి తండ్రుల నిర్వహణ సంక్షేమ చట్టం2007 ప్రకారం వారసులు తమ సంతానం వృద్ధుల కనీస అవసరాలు తీర్చాలి సంరక్షించాలి.

వృద్ధులు క్షమా గుణం

వేదింపులకు గురైనవృద్దులు తరచుగా నేరస్థులను రక్షించమని వేడుకుంటారు. క్షమా గుణం వృద్ధుల్లో వుండటం వల్ల వారి పై జరిగే వేదింపులు హింస సమాజానికి తెలియడంలేదు.

వృద్ధులు సంరక్షణ చట్టం

వృద్ధుల దుర్వినియోగం వృద్ధులపై వేదింపులు జరిగినపుడు పోలీసులకు లేదా స్థానిక దుర్వినియోగ నిరోధక సంస్థకు నివేదించాలి. వృద్ధుల వేదింపులు నివారణకుకావలసిన సమాచారాన్ని అందించే.నేషనల్ సెంటర్ ఆన్ లా%ఉ% ఎల్డర్స్ రైట్స్ "%ఖజజఎ ఖజఱఅస్త్ర ంవఅఱశీతీం% ".లాంటి పోర్టర్లు అందుబాటులో ఉన్నాయి.

వృద్ధుల వేదింపులకు సంబంధించిన వార్తలు సమాచారాన్ని మీడియా సోషల్ మీడియా ప్రచారం చెయ్యాలి.

ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ సామాజిక భద్రత మంత్రిత్వశాఖ దారిద్ర్య రేఖకు దిగువన వున్న వృద్ధులకు చూపు వినికిడి దంత సమస్యలతో భాద పడుతున్న వారికి "రాష్ట్రీయ వయో శ్రీ యోజన" ద్వారా ఆర్థిక సాయం అందచేస్తున్నారు.

వృద్ధులకు సామాజిక భద్రత కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి వయ "వందన యోజన"ను తీసుకొచ్చింది.60 ఏళ్ళకు పై బడిన వారి కోసం ''సేక్రేడ్ పోర్టల్ ఫర్ ఏల్డర్స్"కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది.

రైల్వేస్ ప్రయాణ ఛార్జీలు ' ఇన్కాంటాక్స్ బెనిఫిట్స్ 'రావాణా 'వడ్డీ ఆదాయ పన్ను రాయితీలు మినహాయింపులు ప్రవేశం పెట్టి వృద్ధులను ఆదుకుంటున్నారు.

స్వచ్ఛంధ సంస్థలు కౌన్సెలింగ్‌లి లికేంద్రాలు ఏర్పాటు చేయాలి

వివిధ స్వచ్ఛంద' సామాజిక సేవా సంస్థలు' పౌరసమాజం వృద్ధుల వేదింపులను అరికట్టడానికి కౌన్సెలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలి .

చట్టాలపై అవగాహన ఉచిత న్యాయ సహాయంలి(ఫ్రీ లీగల్ ఎయిడ్) ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ న్యాయ శాఖ సంయుక్తంగా కుటుంబ సభ్యులకు వృద్ధుల ఆరోగ్యం సంరక్షణ చట్టాల మీద అవగాహన సదస్సులు సమావేశాలు నిర్వహించాలి.ప్రభుత్వం వృద్దులకు న్యాయ పరమైన ఇబ్బందులు పరిష్కరించడానికి లోక అదాలత్ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించాలి. వృద్దులు తాము సంపాదించిన ఆస్తిలో50 శాతం వారి పేరు మీద రిజిస్టర్ చెయ్యాలి ఆస్తి మీద హక్కులు కల్పించాలి. ఆస్తిని అమ్ముకునే హక్కు అనుభవించే హక్కు కల్పించాలి. ప్రస్తుత%శీ% ఉన్న చట్టాలను కఠినంగా అమలు చెయ్యాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృద్దులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వృద్దులకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి.

తల్లి తండ్రులను పోషించని ప్రభుత్వ ఉద్యోగుల మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

వృద్ధుల సంపాదన ఆస్తిని వారసత్వంగా పొందే కుటుంబ సభ్యులు వృద్ధుల సంరక్షణ వారి భద్రత బాగోగులు మీద శ్రద్ధ పెట్టాలి.కుటుంబ సభ్యులు వృద్ధుల సంరక్షణ సంక్షేమ చట్టాల మీద అవగాహన పెంచుకోవాలి.

మానవీయ విలువలు పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి

ప్రభుత్వం నూతన విద్యావిధానంలో బాగంగా పాటశాల' కలాశాల స్థాయిలో "వృద్దుల సంరక్షణ "మానవీయ విలువలు" సామాజిక విలువలు 'ఆధ్యాత్మికత తత్వ శాస్త్రాన్ని పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి .రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న వృద్ధాప్య పింఛన్ల గుర్తింపు ఎంపికలో జరుగుతున్న లోటు పాట్లు సవరించాలి. సాంఘిక భద్రత ఉచిత ఆరోగ్య సౌకర్యాలలో చోటు చేసుకుంటున్న అవినీతి అక్రమాలను ప్రభుత్వం అరికట్టాలి వృద్ధుల సామాజిక భద్రత ఆరోగ్యం పునరావాసం వినోద సౌకర్యాలు కలిపించాలి.గ్రామీణ వయోవృదుల ఆరోగ్య సంరక్షణ గా పిలువ బడేఐసీమర్రా జెక్ట్ ను అందుబాటులో వుంచాలి.సమతుల్య ఆహారం శారీరక వ్యాయామం అవగాహన యోగ మెడిటేషన్ కార్యక్రమాలలో వృద్దులు భాగస్వాములు కావాలి.

వృద్ధుల సంక్షేమ పథకాలు కళారూపాల ద్వారా ప్రచారం

ప్రభుత్వం వృద్ధుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాల పట్ల గ్రామీణ ప్రాంతాల్లో యువజన సంఘాలు ఎన్'ఎస్'ఎస్ ఎన్.సి'సి విద్యార్థి సంఘాలు వివిధ కళా రూపాల ద్వారా ప్రచారం చెయ్యాలి.

ఎలక్ట్రానిక్ మీడియా ' సినిమా' టి' వి పత్రిక ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చెయ్యాలి.

వృద్ధుల సంక్షేమం కోసం 2019 లో తల్లి తండ్రుల సంరక్షణ సవరణ చట్టం బిల్లు ప్రభుత్వం తీసుకు వచ్చింది దానిని పార్లమెంట్ ఆమోదించాలి.

వృద్ధుల సంక్షేమం ప్రజాప్రతినిధులులి ప్రతి అసెంబ్లీ ' ప్రతి పార్లమెంట్ పరిధిలో సీనియర్ సిటిజన్స్ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రతి 3 నెలలకు ఒక సారి ప్రభుత్వ సంబంధిత అధికారులతో సీనియర్ సిటిజన్స్ చట్టాల అమలు సంరక్షణ సంక్షేమ పథకాల అమలును ఆయా నియోజక వర్గం శాసన సభ్యులు పార్లమెంట్ సభ్యులు సమీక్ష సమావేశాలు నిర్వహించాలి.

వృద్ధుల పట్ల కుటుంబ సభ్యులు సమాజం గౌరవభావంతో ప్రేమానురాగాలు ఆత్మీయతతో వెలిగే వాతావరణం కలిపించాలి.వృద్దులు వద్దు ఆస్తులు ముద్దు అనే సామాజిక మానసిక వైఖరిలో సమగ్ర మార్పులు రావాలి. వృద్ధుల సేవలో తరించే నూతన మానవీయ సంస్కృతి మొగ్గ తొడగాలి.ప్రభుత్వ సేవల్లో వృద్దులకు ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వ ప్రైవేట్ రంగం కార్యాలయాలలో వృద్దులకు సేవలు అందించడంలో ప్రిఫరెన్స్ ఇవ్వాలి.ప్రభుత్వ ఉద్యోగులుగా పదవీ విరమణ పొందిన వృద్ధుల సేవలు సలహాలు సూచనలు ప్రభుత్వం తీసుకోవాలి.

వృద్ధుల సంరక్షణ పట్ల అవగాహన సమాజం సమిష్టి బాధ్యత అని గుర్తించాలి. ప్రతి వ్యక్తి వృద్ధుల సంక్షేమం సామాజిక బాధ్యత గా గుర్తించాలి.కుటుంభం' సమాజం 'పౌర సమాజం 'స్వచ్ఛంధ సంస్థలు సామాజిక సేవా సంస్థలు వృద్దులకు బాసటగా నిలవాలి.వృద్ధుల జీవన నాణ్యతను మెరుగుపరచాలి.వృద్దులు సంఘంగా ఏర్పడి ఐక్యతతో తమ హక్కుల రక్షణ కు కృషిచేయాలి.

ప్రభుత్వం వృద్ధుల కోసం అధునాతన వృథాశ్రమాలను అన్ని సౌకర్యాలతో ఉచితంగా వృద్దులకు అందుబాటులోకి తేవాలి.

కేంద్ర 'రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు వృద్ధుల అనుభవం నైపుణ్యాలను మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా అభివృద్ధి వ్యూహాల కార్యాచరణకు పూను కోవాలి .ప్రతి ఒక్కరు మలి సంధ్యలో అనందంగా ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉత్సాహంగా జీవనం సాగేందుకు తగిన పరిస్థితుల్ని దేశంలో కల్పించడం సామాజిక అవసరం.

నేదునూరి కనకయ్య
అధ్యక్షులుతెలంగాణ ఎకనామిక్ ఫోరం
సామాజిక ఆర్థిక అధ్యయన వేదిక
తెలంగాణ వికాస వేదికకరీంనగర్9440245771



## సీబీసీ ఆధ్వర్యంలో గుంటూరులో స్వచ్ఛోత్సవ్

గుంటూరు, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 17:

సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ గుంటూరు క్షేత్ర కార్యాలయం గుంటూరులోని ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో రెండు రోజులపాటు "స్వచ్ఛత హీ సేవా" కార్యక్రమాలలో భాగంగా స్వచ్ఛోత్సవాలను నిర్వహించింది. %బూబూ% 2025 మరియు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలలో భాగంగా సీబీసీ



గుంటూరు కార్యాలయం నిర్వహించిన ఈ కార్యక్రమాలలో గుంటూరులోని సిల్వనస్ స్టాల్ గర్ల్స్ స్కూల్ మరియు లూర్డ్స్ హైస్కూల్‌లకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి అడుగులోనూ స్వచ్ఛతను ఆచరిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ ఆర్. రమేశ్ చంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడం కూడా విద్యార్థుల బాధ్యతేనని ఆయన గుర్తుచేశారు. పరిశుభ్రమైన పాఠశాలలు, శుభ్రతపరమైన అలవాట్లు విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని రమేశ్ చంద్ర పేర్కొన్నారు.

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల భాగంగా, సీబీసీ గుంటూరు లూర్డ్స్ హై స్కూల్‌లో క్విజ్ పోటీలు, అలాగే స్టాల్ గర్ల్స్ హై స్కూల్‌లో శుభ్రతా కార్యక్రమాలు నిర్వహించింది. క్విజ్ విజేతలు మరియు శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొన్న వాలంటీర్లకు సీబీసీ అధికారి రమేశ్ చంద్ర బహుమతులు ప్రదానం చేసారు. స్వచ్ఛ ఆంధ్ర మరియు స్వచ్ఛ భారత్ లక్ష్యాల సాధనలో భాగంగా విద్యార్థులు తమ పాఠశాల ప్రాంగణంలో కనీసం రెండు గంటల పాటు స్వచ్ఛందంగా శుభ్రతా కార్యక్రమాలలో పాల్గొంటామని స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

స్టాల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వి. ఆనంద కుమారి మరియు లూర్డ్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎం. బాలశౌరి, పాఠశాల అధ్యాపకులు తమ తమ పాఠశాలల ప్రాంగణాలలో నిర్వహించిన %బూబూ% 2025 కార్యక్రమాలలో సీబీసీ సిబ్బంది సి హెచ్ కోటేశ్వర రావు, డి. సత్య శివప్రసాద్ లతో కలిసి శ్రమదానం చేశారు.

## నవ్య దివ్య దీపావళి

లిలిలిలిలిలిలిలిలిలిలిలిలిలిలిలిలిలిలి

జరుపరండి సుజనులార
నవ్య దివ్య దీపావళి!
తరిమి తరిమి కొట్టండి
తరతరాల తిమిరావళి!

మనిషిని పశువుగ మార్చే
అజ్ఞానం తొలగించి
మానవుని దేవునిగ మార్చు
జ్ఞాన దీపం వెలిగించగ

జరుపరండి సుజనులార
నవ్య దివ్య దీపావళి!
తరిమి తరిమి కొట్టండి
తరతరాల తిమిరావళి!

చీకు చింతల కారు
చీకట్లను తొలగించి
జీవితాన సుఖ శాంతుల
దీపాలను వెలిగించగ

జరుపరండి సుజనులార
నవ్య దివ్య దీపావళి!
తరిమి తరిమి కొట్టండి
తరతరాల తిమిరావళి!

అన్యాయం అక్రమాల
ఆగడాలు అదుపు చేసి
అభాగ్యుల బతుకుల్లో
ఆనందం వెల్లివిరియగ

జరుపరండి సుజనులార
నవ్య దివ్య దీపావళి!
తరిమి తరిమి కొట్టండి
తరతరాల తిమిరావళి!

హృదయాన్నే ప్రమిద చేసి
స్నేహమనే చమురు పోసి
త్యాగమనే వత్తివేసి
ప్రేమ దీప్తి వెదజల్లగ

జరుపరండి సుజనులార
నవ్య దివ్య దీపావళి!
తరిమి తరిమి కొట్టండి
తరతరాల తిమిరావళి!

"సాహిత్య కళా విభూషణ్"
లిచౌడూరి నరసింహారావులి
కవి,పత్రికారచయిత,విమర్శకుడు



# అల్ఫోర్స్ లో క్రియేటివ్ గెలాక్సీని ఘనంగా ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## అలరించిన చిన్నారుల ప్రదర్శన

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 17:

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి సృజనాత్మకంగా పోటీ తత్వాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చెప్పారు. శుక్రవారం అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డితో కలిసి నగరంలోని వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో నర్సరీ, రెండో తరగతి విద్యార్థులచే ఏర్పాటు చేసిన క్రియేటివ్ గెలాక్సీ పేరుతో ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ముందుగా అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. అనంతరంకలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా సమగ్రంగా తెలిపినట్లైతే వారిలో సృజనాత్మకత పెరుగుతుందని తెలిపారు. ఆ సుజనాత్మకత ద్వారా నూతన విషయాలను తెలుసుకునేటువంటి అవకాశం ఉంటుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్నటువంటి విషయాలు, విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేసినట్లయితే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. తల్లిదండ్రులు సైతం ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు ఒత్తిడి



లేని విద్యను అందించడం ద్వారా చదువు పట్ల ఆసక్తితో పాటు విషయాలు నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని చూపుతారని సూచించారు. నరేందర్ రెడ్డి సారథ్యంలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యతమైన విద్యను అందించడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అన్ని విషయాలను పట్ల ప్రత్యక్ష, పరోక్ష విధానాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని, వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో నేర్చుకునే ప్రక్రియను పెంపొందిస్తున్నామని చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక విషయాలను సరళమైన పద్ధతిలో నేర్పించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నామని చెప్పారు. ప్రదర్శనలో భాగంగా వివిధ తరగతి గదులను వివిధ రకాల వస్తువులతో చాలా చక్కగా అలంకరించారు. విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు విషయాలు ఆలోచింపచేశాయి. కూరగాయల కూరలు పెంచే విధానం, ప్రకృతిని కాలుష్యం పొరల నుండి కాపాడడం, వివిధ కులవృత్తులు, జాతీయ పండుగలు, దేశంలోని వివిధ రాష్ట్రాల గురించి చాలా చక్కగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ బిల్లు ఖచ్చితంగా అమలుకావాలి: శెట్టి రంగారావు



ఖమ్మం బ్యూరో, భారత శక్తి, అక్టోబర్ 17: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన బిసి రిజర్వేషన్ బిల్లు ఆమ్మెదయ్యేగ్యమనదని

దీన్ని కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించి సుప్రీంకోర్టులో రిజర్వేషన్ లు బిసిలకు లేవు అనడాన్ని తీవ్రంగా ఖండించిన మున్నూరు కాపు జిల్లా పటేల్స్ సంఘం. స్థానిక రాపర్తి నగర్ రాపర్తి శరత్ ఆఫీస్ నందు ఏర్పాటు చేసిన మున్నూరు కాపు పటేల్స్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిసిలకు రాజకీయంగా అండగా వుండే నేపథ్యంలో 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమ్మెదం చేసిందని ఆ బిల్లును కేంద్ర ప్రభుత్వం త్రిప్పి కొట్టి మన బిసిలను రాజకీయంగా ఎదగనివ్వకుండా అడ్డుకున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిసిలందరు ఏకమయ్యి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

ఆ పిలుపులో భాగంగా అన్ని మండల, జిల్లా కేంద్రాలలో శనివారం జరగబోయే బంద్ కు మున్నూరు కాపు పటేల్స్ అందరు ఏకమయ్యి కదలాలని పిలుపునిచ్చారు. నిన్న జరిగిన రాష్ట్ర ప్రభుత్వ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పిసిసి అద్యక్షులు మహేష్ గౌడ్ తో పాటు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మున్నూరు కాపు పటేల్స్ రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య పిలుపు మేరకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ల అమలుకై దశలవారీగా ఆందోళనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ రాపర్తి శరత్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు పటేల్స్ నాయకులు కనిశెట్టి నర్సయ్య, స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ, సి హెచ్ విప్లవ్ కుమార్, జివివిఎల్ నరసింహారావు, జి శ్రీనివాసరావు, కాసిన్ని శ్రీనివాసరావు మరియు కోనేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పేట కాంగ్రెసులో ఏం జరుగుతోంది...?

### పటేల్ రమేష్ రెడ్డి ఇలాకాలో...ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన- వేణారెడ్డి

### రహస్యంగా... ఇరువూరు కలిసిపోయారా...?

సూర్యాపేట, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 17:

సూర్యాపేట కాంగ్రెస్ పార్టీలో ఏం జరుగుతోంది...? ఇది ప్రస్తుతం సూర్యాపేట నియోజకవర్గం రాజకీయ వర్గాల్లో రహస్యంగా జరుగుతున్న చర్చ. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఎక్కువగా ముచ్చటించుకుంటున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న బాలెంల గ్రామం రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి స్వగ్రామం అన్న సంగతి అందరికీ తెలిసిందే! తన గ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు జరిగిన రాజకీయంగా మరి ఇతర ఏ రకంగా నైనా రమేష్ రెడ్డి కచ్చితంగా పాల్గొంటారు అదేవిధంగా ఆయన వర్గీయులు పాల్గొంటారు. కాగా బుధవారం ఆ గ్రామంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి మాజీ మంత్రి దివంగత నేత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ప్రధాన అనుచరులు సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి వచ్చి ప్రారంభించడం చూసిన అన్ని రాజకీయ పార్టీల నాయకులలో కొందరు అది ప్రోటోకాల్ అని అంటున్నారు. మరికొందరు దీన్ని ప్రత్యేక రాజకీయ చర్యగా భావిస్తున్నారు.భవిష్యత్తులో సూర్యాపేటలో జరగబోయే రాజకీయ పరిణామాలు ఈ ప్రారంభోత్సవాల కార్యక్రమంలో ఏదైనా అంతరార్థం దాగి ఉందా అన్న ప్రశ్న తలెత్తుతోంది. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో కాలం చేసిన సంగతి అందరికీ తెలిసిందే! ఆయన కుమారుడు సర్వోత్తమ్ రెడ్డి కి సూర్యపేట నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించాలని దామోదర్ రెడ్డి వర్గీయులు అందరూ కోరుకుంటున్నప్పటికీ బయటికి కనిపించే విధంగా రాజకీయ నాయకులు అంతరంగా స్వభావాన్ని బయటపెట్టరన్న సంగతి తెలిసిన కొందరు ఏమో ఎప్పుడు ఎవరు ఎలా మారుతారో ఏం జరుగుతుందో అన్న అనుమానాలు ఆలోచనలు చేస్తున్నారు. ఎంతైనా రాజకీయ నాయకులు వారు వారు ఒకటి ప్రజలే పిచ్చోళ్ళు అన్న సందర్భాలు చాలా చూశాం.కాకపోతే ఎవరి శాఖా పనులు వారు చూసుకోవాలి అనుకొని ఉండొచ్చా...? లేక రహస్యంగా ప్రత్యేక రాజకీయాలు చేస్తున్నారా ప్రజలకు పాలు పోవట్లేదు. ప్రస్తుతం సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్ష బాధ్యతలు ఎవరికి అప్పగించాలి సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు ఎవరికి అప్పగించాలి అనే సమావేశాలు ఎఐసిసి పరిశీలకులు నేరుగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చేరుకొని రమేష్ రెడ్డి తో పాటు ఆయన వర్గీయులను అదేవిధంగా దామోదర్ రెడ్డి వర్గీలను కలిపి నిర్వహించిన సమావేశాలలో పాల్గొన్న వారి పేర్లను ప్రకటించే సమయంలో దామోదర్ రెడ్డి వర్గీయులు సోషల్ మీడియాలో రమేష్ రెడ్డి పేరును గాని ఆయన వర్గీయుల పేర్లను గాని ఎక్కడ ప్రకటించలేదు. కేవలం దామోదర్ రెడ్డి వర్గీయుల పేర్లను మాత్రమే పాల్గొన్నట్లుగా సోషల్ మీడియాలో ప్రకటించారు.ఓవైపు ఇటువంటి పరిస్థితులు పేట కాంగ్రెస్ లో జరుగుతున్నప్పటికీ,రమేష్ రెడ్డి ఇవేవీ పట్టించుకోకుండా స్వయంగా తన గ్రామంలో జరుగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభ కార్యక్రమాల లో పాల్గొనక పోవడం అదేవిధంగా ఆ కార్యక్రమానికి తన అనుయాయులను పంపడం ఆ కార్యక్రమాలలో పాల్గొన్న రమేష్ రెడ్డి వర్గీయుల పేర్లను సోషల్ మీడియాలో దామోదర్ రెడ్డి వర్గీయులు ప్రకటించడం అంతా అంతరంగిక రాజకీయంలో ఒక భాగం అని అందరూ అనుకుంటున్నారు.




## కేసుల్లో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ చేసి శిక్షల శాతం పెంచాలి.

### ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, చేసేవారిపై శిక్షలు తప్పవు.

### వేములవాడ సబ్ డివిజన్ అధికారులతో ఎస్పీ మహేష్ బి గీతే.

వేములవాడ, అక్టోబర్ 17 (భారత శక్తి) :మొదటగా పోలీస్ స్టేషన్ల వారిగా పెండింగ్ కేసుల వివరాలు,నమోదు అయిన కేసులలో నేరస్థుల అరెస్టు, దర్యాప్తు,సాక్ష్యాధారాల సేకరణ,చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులు, స్టేషన్ల పరిధిలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై ఎస్పీ మహేష్ బిగితే అధికారులతో సమీక్షా జరిపారు.ఈ సందర్భంగా ఎస్పీ




మాట్లాడుతూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా కేసుల పరిష్కార శాతాన్ని మరింతగా పెంచి నిందుతులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు.ప్రతి రోజు పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు సిబ్బంది పట్టణాలు, గ్రామాలు సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ గ్రామాల్లో ఏ చిన్న సంఘటన జరిగిన త్వరగా ఉన్నతాధికారులకు చేరేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ పటిష్టం చేయాలని,ప్రజల భద్రత,నేరాల నియంత్రణలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, మైనర్ డ్రైవింగ్ చేస్తూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి,సి.ఐలు వీరప్రసాద్,శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు మధుకర్, రమేష్, యాదగిరి,ఎస్.ఐ,,ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాకాల వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి: పిహెచ్సి డాక్టర్ మధుకర్

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 17:

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుమ్మడిదల మండల వైద్యాధికారి మధుకర్ అన్నారు. ఆయన



ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ వర్షాకాలం పూర్తవుతున్న నేపథ్యంలో శీతాకాలం సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ముఖ్యంగా డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. పిల్లలు వృద్ధులు గర్భిణీలు జాగ్రత్తలు పాటించాలన్నారు. స్వచ్ఛమైన తాగునీరు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవని స్పష్టం చేశారు. అస్వస్థతకు గురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు

### - నోటు పుస్తకాల పంపిణీ చేసిన మా ఈఎన్టీ ఆసుపత్రి



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 17: మా రీసెర్చ్ ఫౌండేషన్, ఎంఎఎ ఈఎన్టీ హాస్పిటల్స్, రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్ మోయినాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ఉచిత వైద్య పరీక్షా శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో విద్యార్థులకు ఉచితంగా కంటి, చెవి, ముక్కు, గొంతు, వినికిడి పరీక్షలు నిర్వహించారు. చిన్నారుల్లో ప్రారంభ దశలోనే చెవి, ముక్కు, గొంతు సంబంధిత వ్యాధులు, వినికిడి సమస్యలు, మాట తడబాటు వంటి సమస్యలను గుర్తించి తగిన వైద్య సహాయం అందించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.మా ఈఎన్టీ హాస్పిటల్స్‌కి చెందిన వైద్య నిపుణులు, ఆడియాలజిస్టులు విద్యార్థులకు సమగ్రంగా పరీక్షలు నిర్వహించడమే కాకుండా, చెవి పరిశుభ్రత, వినికిడి నష్టం నివారణ ప్రాముఖ్యతపై అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు.ఈ సందర్భంగా మా ఈఎన్టీ హాస్పిటల్, మా రీసెర్చ్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సునీత జి కుమార్ విద్యార్థులకు వెయ్యి నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యా ప్రాధాన్యతను గుర్తు చేస్తూ, ఆమె మాట్లాడుతూ, "వినికిడి సమస్యలు ఉన్న పిల్లలకు ప్రారంభ దశలోనే చికిత్స అందించడం అత్యంత అవసరం. నిరోధం అవగాహనతోనే ప్రారంభమవుతుంది," అని పేర్కొన్నారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ శిబిరం విజయవంతంగా ముగిసింది.

# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి
## ఓటర్ ఐడి కార్డుల పంపిణీ వెంటనే పూర్తి చేయాలి
### జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశంలో సమీక్షించిన సీఈఓ సుదర్శన్ రెడ్డి

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్. 17ఏ

పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.

జిల్లా కలెక్టర్లతో శుక్రవారం రాష్ట్ర సీఈఓ ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్ కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్ లకు సీఈఓ పలు సూచనలు చేశారు.




ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి బి.ఎల్.ఓ. నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, అధికారులు, పాల్గొన్నారు.

# వరి పంటకు మద్దతు ధర పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 17:



సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, క్యాంప్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పౌరసరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన "వరి పంటకు మద్దతు ధర" పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ యొక్క పోస్టర్లు జిల్లాలోని ప్రతీ పి.పి.సి. సెంటర్లకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డి.సి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఏ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.


# కామారెడ్డి పట్టణ బీజేపీ ఓబిసి మోర్చా కార్యవర్గ ఎన్నిక

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 17: గౌరవ శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం కామారెడ్డి పట్టణ బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఉప్పు లక్ష్మీపతి ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా: మహేందర్,గోపాల్ రావు, రాజేందర్ రావు, నల్లనాగుల సురేష్, ఆనంద్ రావు, రామచంద్రం, ప్రధాన కార్యదర్శులుగా: శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్ కార్యదర్శిలుగా: బస్వలింగం,వెంకటరమణ, సుధాకర్ రావు, మధు, %ూా%.లక్ష్మీపతి, రామకృష్ణ, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా: రవేష్, స్వామి, రాము, %ూ%.సాయికుమార్,ప్రసాద్, నర్సింలు, రాధాకృష్ణ,సి.సాయికుమార్, నర్సింలు, శ్రీనివాస్ రావు, జి. రామకృష్ణ, నరసింహ రాజు, కే. రజినీకాంత్,బి. రాజు, జి. సతీష్, బి. నవీన్, ఏ.లక్ష్మీకాంత్ లను నియమిస్తున్నట్టు తెలియజేశారు.

పట్టణ బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

# అమరవీరుల భవనంలోకి ఎస్ బి నూతన కార్యాలయం
## అధికారికంగా ప్రారంభించిన సిపి అలం

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 17:



పోలీస్ కమీషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. శుక్రవారం వేదపండితుల సమక్షంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని పోలీస్ కమీషనర్ గౌస్ అలం లాంఛనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు, సహకారం ఎంతో ముఖ్యమన్నారు.నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్ , మాధవి, యాదగిరిస్వామి , వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో అధికారులు పాల్గొన్నారు.

# బంద్ ను విజయవంతం చేయాలని ర్యాలీ....... బీసీ నేత లింగంగౌడ్

హైదరాబాద్బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం శనివారం జరిగే బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ బీసీ సంఘాలు ఆల్ పార్టీల ఆధ్వర్యంలో బషీర్బాగ్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి లోయర్ ట్యాంక్ బండ్ లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ యొక్క ర్యాలీలో ఎంఆర్పిఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ కోదండరాం, మాల మహానాడు నాయకులు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ బీసీ జేఏసీ నాయకులు రాజారాం యాదవ్ పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ
## పాల్గొన్న చెవిటి వెంకన్న యాదవ్- వేణారెడ్డి



సూర్యాపేట : భారత శక్తి ప్రతినిధి),అక్టోబర్ 17:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన లబ్దిదారు డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గండూరి రమేష్ తో కలిసి నిర్మాణ పనులకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి భూమిపూజ చేశారు.సూర్యాపేట పట్టణంలోని 38వ వార్డు లోతాటి కృష్ణవేణి భర్త శ్రవణ్ గారి లబ్దిదారుల ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ చేసిన అనంతరం వారు మాట్లాడుతూ సకాలంలో ఇళ్లు పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న రూ. 5 లక్షల ఆర్థిక సాయం పొందాలని కోరారు.త్వరగా ఇండ్లను నిర్మాణం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పిసిసి ఎస్సి సెల్ వైస్ చైర్మన్ చింతమళ్ళ రమేష్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్, జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బైరు శైలేందేర్ గౌడ్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ళ కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# బీసీల బంద్ కు సకల జనులు సహకరించండి

ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)అక్టోబర్17:

బంద్ కు మద్దత్తు ఇచ్చిన అన్ని రాజకీయ పార్టీలు, అన్ని ప్రజా సంఘాలకు ధన్యవాదములు.42 శాతం రిజర్వేషన్లు సాధించేవరకు బీసీ ఉద్యమలు కొనసాగుతాయి అని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, (చైర్మన్, బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ)అన్నారు. శుక్రవారం హన్మకొండ బాలసముద్రం ప్రెస్ క్లబ్ లో వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జనాభా లో సగ బాగానికి పైన 60శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కోసం జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వడంతో బీసీలు రాజకీయంగా ఎదుగుదల ను ఓర్వలేని కొంతమంది అగ్రవర్ణాల వ్యక్తులు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించాయి, దీనితో ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు పైన హైకోర్టు స్టే ఇవ్వడం ద్వారా బీసీల రాజకీయ ఎదుగుదల కు గండిపడింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నేడు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుమీద రాష్ట్ర బీసీ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. రేపు జరగబోయే బంద్ కు రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బీజేపీ, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, టీడీపీ, టిజిఫ్, అలాగే ప్రజా సంఘాలు ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, గిరిజన సంఘాలు, మావోయిస్టు అన్ని విద్యార్థి సంఘాలు బంద్ కు మద్దతు ఇచ్చినందుకు వారిందరికి కృతజ్ఞతలు తెలిపారు. నేడు జరగబోయే బంద్ కు వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్య సంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, పెట్రోల్ బంకులు, సినిమా హాల్ లు, బ్యాంకులు, చిట్ ఫండ్స్, చిరు వ్యాపారస్థులు, రవాణా కు




సంబందించి ఆర్టీసీ బస్సులు, ఆటోలు బంద్ లో పాల్గోని బీసీ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని అందర్నీ కోరుచున్నాము. బంద్ కు మద్దతుగా నేడు ఉదయం 8 గంటలకు కాకతీయ యూనివర్సిటీ జంక్షన్ పూలే విగ్రహం నుండి టూ, ఫోర్ వీలర్ వెహికల్ లతో ర్యాలీ ప్రారంభమై పెట్రోల్ పంపు, హన్మకొండ చౌరస్తా, ములుగు రోడ్, పోచమ్మ మైదాన్ జంక్షన్, వెంకట్రాం టాకీస్, వరంగల్ రైల్వే స్టేషన్, పోస్ట్ ఆఫీస్, జేపీయన్ రోడ్, పోచమ్మ మైదాన్ నుండి ఎంజీఎం సెంటర్, హన్మకొండ చౌరస్తా, నక్కలగుట్ట సెంటర్ నుండి నేరుగా కాజీపేట రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగుతుంది అని అన్నారు. ఈ ర్యాలీకి మద్దతుగా అన్ని రాజకీయ పార్టీల నాయకులు, అన్ని ప్రజాసంఘాల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు అన్ని విద్యార్థి సంఘం నాయకులు, బీసీ మేధావులు,మహిళా సంఘాల నాయకులు పాల్గొంటున్నారని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా వర్కింగ్ చైర్మన్ దొడ్డపల్లి రఘుపతి, వైస్ చైర్మన్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, వైద్యం రాజగోపాల్, తమ్మల శోభరాణి, కోఆర్డినేటర్ తంగళ్లపెల్లి రమేష్, అరేగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలలో లోపపోషణ నివారణకు పటిష్ట చర్యలు
## శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 17-

పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం గంగాధర పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం




సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈసభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం జరుగుతుందన్నారు. మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు. శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి సెంటర్ కు రిఫర్ చేసి సాధారణ బరువుకు తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలతోపాటు బాలింతలు కూడా ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సరఫరాలో నాణ్యత ఉంటుందని అన్నారు.

శుక్రవారం సభ నిర్వహించడం అభినందనీయం

చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని గుర్తుచేశారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు చేస్తోందనిఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాంప్రదాయ ఆటలు ఆడారు.


ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో రసమయి దిష్టిబొమ్మ దహనం
## కెసిఆర్ నే బ్లాక్ మెయిల్ చేసిన చరిత్ర
### కరీంనగర్ సీపీ కి ఫిర్యాదు

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 17:

మానకొండూరు ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పై బిఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ వాట్సప్ వేదికగా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఇందిరా చౌక్ వద్ద రసమయి బాలకిషన్ దిష్టిబొమ్మను దహనం చేశారు.

ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ మానకొండూరు నియోజకవర్గంలో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చేస్తున్న అభివృద్ధి పనుల పట్ల ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక నియోజకవర్గంలో తన దుకాణం బంద్ అయిందని తెలుసుకొని మతిభ్రమించి రసమయి మాట్లాడుతున్నాడని ఆరోపించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ కుటుంబ సభ్యుల పట్ల వాడకూడని అసభ్య పదజాలం ఉపయోగించడం సమంజసం కాదన్నారు. రసమయి బాలకిషన్ ఒక బ్లాక్ మెయిలర్ అని, గతంలో టిఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వకపోతే కేసీఆర్ నే బ్లాక్మెయిల్ చేసి టికెట్ తెచ్చుకున్న చరిత్ర రసమయిదని గుర్తుచేశారు. మానకొండూరు నియోజకవర్గ ప్రజలు రెండుసార్లు ఆశీర్వదించి ఎమ్మెల్యేగా చేసి అధికారం



కట్టబడితే నియోజకవర్గంలో ఒక నియంతలాగా వ్యవహరించి కోట్లు ంాఎాయంలం దండుకున్నాడని ఆరోపించారు. గోసి గొంగడి నినాదంతో మానకొండూరు నియోజకవర్గంలో ప్రవేశించిన రసమయి బాలకిషన్ వందల కోట్ల ఆస్తులు, ఫామ్ హౌస్ లు ఏ విధంగా సంపాదించుకున్నాడో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. 10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో ల్యాండ్, ఇసుక మాఫియా తన ఆయన కనుసన్నల్లో నడిచాయని గుర్తు చేశారు. మానకొండూరు ప్రజలు రసమయి బాలకిషన్ ను తిరస్కరించి కర్రు కాల్చి వాతపెట్టినా సోయికేలేకుండా ప్రవర్తిస్తున్నాడని, వలసవాద రాజకీయాలు చేస్తూ నియోజకవర్గంలో నియంతలాగా తయారయ్యాడని విమర్శించారు. బాలకిషన్ నోరు అదపులో పెట్టుకోకపోతే పిచ్చి ఆసుపత్రికి పంపించాల్సి వస్తుందన్నారు. కవ్వంపెల్లి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసించి కరీంనగర్ పోలీస్ కమిషనర్ ను కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు రసమయి బాలకిషన్ పై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి తాజుద్దీన్, అబ్దుల్ రెహమాన్, సముద్రాల లక్ష్మణ్, జీడి రమేష్, దన్న సింగ్, కుర్రపోచయ్య, దండి రవీందర్, దీకొండ శేఖర్ బాబు, అస్తపురం రమేష్, పెద్ది గారి తిరుపతి, సలీముద్దీన్, రాజ్ కుమార్, కనకం విద్యాసాగర్, నిహాల్, గాలి అనిల్, మంద మహేష్, బషీర్, షహేన్షా, మిరాజ్, కిరణ్, రాజ్ కుమార్, మహిళా నాయకురాలు యనమల మంజుల, కవిత, తిరుమల, లత, మమత, షబానా, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ లో కార్డన్ అండ్ సెర్చ్ 117 బైక్ లు,7 ఆటోల స్వాధీనం

## అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

## సిపి గౌస్ అలం

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 17 :

పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణ కాలనీలో శుక్రవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆపరేషన్



లో తనిఖీల్లో పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 124 వాహనాలను పోలీసులు 117 బైకులు, 07ఆటోలను స్వాధీనం చేసుకున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, ఆ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడంతో తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని ప్రజలకు చెప్పారు.

మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక

మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరమని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. షీ టీం, టి సేఫ్ యాప్ గురించి అవగాహనా కల్పించారు.సీసీ కెమెరాల ప్రాముఖ్యత, నేరాలను అరికట్టేందుకు , ఆ పరిశోధనలో వాటి ప్రాముఖ్యతను వివరించగా , కాలనీ భద్రత కోసం నేను సైతం అంటూ , గ్రామ పెద్దలు 55 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని సీపీ తెలిపారు.

స్టేట్ హైవే ను పక్కనే ఆనుకుని రామకృష్ణ కాలనీ ఉన్నందున తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీ తెలిపారు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో ప్రజలు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్ , ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్ , బిల్లా కోటేశ్వర్ , ప్రదీప్ , శ్రీలత , పుల్లయ్య , సరిలాల్, ఎల్.ఎం.డి. ఎస్సై శ్రీకాంత్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ గవాయి పై దాడి చేసిన మతోన్మాదిని శిక్షించాలి.

## -సీనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం అందించిన ఎమ్మార్పీఎస్ నేతలు

మణుగూరు, అక్టోబర్ 17 (భారతశక్తి): దేశంలో అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై న్యాయవాది రాజేష్ కిషోర్ అనే మతోన్మాదిని




కఠినంగా శిక్షించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా నాయకులు కొమ్ము హుస్సేన్ మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందా కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జస్టిస్ పై దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం కార్యాలయంలో తహశీల్దార్ నరేష్ అందుబాటులో లేక పోవడంతో సీనియర్ అసిస్టెంట్ నరసింహారావుకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు న్యాయమూర్తి గవాయిపై చేసిన దాడి భారత రాజ్యాంగంపై జరిగినట్లుగా భావించాలన్నారు. న్యాయమూర్తుల పై భవిష్యత్తు లో ఇలాంటి దాడులు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళ నాయకురాలు చిట్యాల రజిత మాదిగ, నాయకులు ఉసికల కొండయ్య మాదిగ, బొమ్మర వెంకన్న మాదిగ, అఖిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విశ్లేషణాత్మకంగా చదివితేనే ఉన్నత శిఖరాలు చేరవచ్చు: జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి,అక్టోబర్ 17 :

విద్యార్థులు విశ్లేషణాత్మకంగా, ఆలోచనాత్మకంగా చదువుకుంటేనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పేర్కొన్నారు. శుక్రవారం సుల్తాన్పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సివిల్ సర్వీస్ అనేది కేవలం పరీక్ష మాత్రమే కాదు, అది దేశ సేవకు దారి తీసే అవకాశమూ. అందుకే విద్యార్థులు ఈ పరీక్షలకు సన్నద్ధం కావడంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి అంశాలను అలవాటు చేసుకోవాలి అని సూచించారు.విద్యార్థులకు యూపీఎస్సీ, సివిల్ సర్వీసుల పరీక్షా విధానం, పేపర్ నమూనా, సబ్జెక్టుల ఎంపిక, సమాధానాల రాయడం వంటి అంశాలపై విపులంగా వివరించారు. సాధారణ అవగాహనతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన పెంపు అవసరమని చెప్పారు. విశ్లేషణాత్మక ఆలోచనతో చదివే విద్యార్థి ఎప్పుడూ ప్రశ్నించేవాడిగా, కొత్త దారులు అన్వేషించేవాడిగా ఉండాలి అని పేర్కొన్నారు.విద్యార్థులు కేవలం పరీక్షల కోసం కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా, విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు. లక్ష్య నిర్దేశం ఉన్నవారికి కష్టపడి చదవడమే విజయానికి మూలాధారం. మీరు ఏ రంగంలో ఉన్నా, సరైన ప్రణాళికతో, నిరంతర కృషితో ముందుకు సాగితే సివిల్ సర్వీసులు వంటి అత్యున్నత ఉద్యోగాలను సాధించడం సాధ్యమే అని అన్నారు .ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సహజంగా ఉండే విశ్లేషణాత్మకతను మరింత మెరుగుపరచుకుంటే, వారు యూపీఎస్సీ, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల్లో కూడా రాణించగలరని కలెక్టర్ హితవు పలికారు. విద్యార్థులు తమ మేధస్సును సృజనాత్మక దిశలో వినియోగించుకుంటే అనేక అవకాశాలు ఎదురవుతాయని వివరించారు. తన ప్రసంగంలో ఆమె గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న తేడాలు విద్యార్థుల లక్ష్యసాధనకు అడ్డంకిగా భావించవద్దని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న ఈ కాలంలో ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు ఉన్నాయి. పట్టుదలతో, క్రమశిక్షణతో కృషి చేస్తే గ్రామీణ విద్యార్థులు కూడా ఉన్నతస్థాయికి చేరవచ్చు అని ఆమె ప్రోత్సహించారు.కెరీర్ గైడెన్స్



కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసులు, యూపీఎస్సీ, గ్రూప్ పరీక్షల గురించి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు జిల్లా కలెక్టర్ సవివరంగా సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు , జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామీణ,వ్యవసాయ వాస్తవాలపై కార్యశాల

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 17:

భారతీయ సామాజిక శాస్త్ర సంఘం (ఐఎస్ఎస్) సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్) సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో 'గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలు: విమర్శనాత్మక దృక్పథాలు, ఉద్భవిస్తున్న ధోరణులు' అనే అంశంపై రెండు రోజుల యువ స్కాలర్ల కార్యశాలను అక్టోబర్ 16-17 తేదీలలో నిర్వహించారు.ఐఎస్ఎస్ అధ్యక్షురాలు, జేఎన్ యూలోని మాజీ సోషియాలజీ ప్రొఫెసర్ మైత్రేయీ చౌదరి ఆన్ లైన్ లో స్వాగత ప్రసంగంతో శ్రీకారం చుట్టుకున్న ఈ కార్యశాలలో సోషియాలజీ విభాగ అభివృద్ధి, దాని ఔచిత్యాన్ని యువ స్కాలర్లను పెంపొందించడంలో ఐఎస్ఎస్ పాత్రను ప్రతిబింబించారు. హైదరాబాదు విశ్వవిద్యాలయంలోని రిటైర్డ్ ఎకనామిక్స్ ప్రొఫెసర్ డి. నరసింహారెడ్డి భారతదేశంలో గ్రామీణ, వ్యవసాయ పరివర్తనలపై లోతైన అవగాహనతో కూడిన వ్యాఖ్యలతో ఈ వర్క్ షాపును ప్రారంభించారు.ఐఐటీ బాంబే, ఐఐటీ హైదరాబాదు, జేఎన్ యూ, ఢిల్లీ విశ్వవిద్యాలయం, హైదరాబాదు విశ్వవిద్యాలయం, అజీమ్ ప్రేమ్ జీ విశ్వవిద్యాలయం, బ్రెజిల్ లోని యూఎఫ్ఎబీసీ వంటి ప్రముఖ సంస్థల నుంచి 15 మంది పరిశోధనా స్కాలర్లు ఆరు నేపథ్య రంగాలలో పత్రాలను సమర్పించారు. ఈ సెషన్లలో బెంగళూరులోని ఫౌండేషన్ ఫర్ ఆగేరియన్ స్టడీస్ నుంచి డాక్టర్ అరిందం దాస్ ప్రాజెక్టు ఆన్ అగ్రేరియన్ రిలేషన్స్ ఇన్ ఇండియా (పీఏఆర) పై ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు.'గ్రామీణ, వ్యవసాయ మార్పును అర్థం చేసుకోవడం', 'గ్రామీణ, వ్యవసాయ సంక్షోభం, ప్రతిఘటనను అర్థం. చేసుకోవడం' అనే రెండు ఆలోచింపజేసే ప్యానెల్ చర్చలలో ప్రొఫెసర్ సురేందర్ జోధా, (జేఎన్ యూ), ప్రొఫెసర్ మనీష్ ఠాకూర్ (ఐఐఎం కోల్




కతా), ప్రొఫెసర్ బి.బి. మొహంతి (పాండిచ్చేరి విశ్వవిద్యాలయం), ప్రొఫెసర్ ఆర్.రామకుమార్ (టీఐఎస్ఎస్, ముంబై), ప్రొఫెసర్ పురేంద్ర ప్రసాద్ (హైదరాబాదు విశ్వవిద్యాలయం), డాక్టర్ ఎస్. సీతాలక్ష్మి (స్వతంత్ర పరిశోధకురాలు, మహిళా కిసాన్ అధికార్ మంచ్ సభ్యురాలు) వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

సోషియాలజీ విభాగం సమన్వయకర్త డాక్టర్ అవినాష్ తన వందన సమర్పణలో, విభిన్న దృక్కోణాల ద్వారా గ్రామీణ, వ్యవసాయ అధ్యయనాలతో నిరంతర అనుసంధానం కావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ సహ- సమన్వయంలో సాగిన ఈ కార్యశాల యువ పరిశోధకులకు ఆలోచనలను మార్పిడి చేసుకోవడానికి, సహకారాన్ని పెంపొందించడానికి, భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న గ్రామీణ, వ్యవసాయ వాస్తవాలతో విమర్శనాత్మకంగా పాల్గొనడానికి ఒక శక్తివంతమైన వేదికగా ఉపయోగపడింది.

# పారమితలో ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 17 :

పారమిత హెరిటేజ్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు




దీపావళి వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విద్యార్థిని విద్యార్థులు దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను పాటల, నాటక , నృత్య రూపంలో వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగ దీపావళి పండుగను ఆనందంగానిర్వహించుకుంటామని, ఈ సంతోషకర సమయంలో తల్లి దండ్రులు చెప్పిన సూచనలకు తగ్గట్టుగా దీపాలు వెలిగించే సమయంలో టపాసులు పేల్చే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ ఇనుగంటి ప్రసాదరావు తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు కరీంనగర్ పట్టణ ప్రజలందరికీ ముందస్తు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.ఎం. ప్రసాద్, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆకాశమే హద్దుగా ఎదగాలి: కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్

సూర్యాపేట,భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 17:

ఆకాశమే హద్దుగా కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని చెప్పిన అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకొని ఆచరణాలోకి తీసుకొని రావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విద్యార్థులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమావేశం మందిరంలో మహిళా, శిశు, వికలాంగులు, వయో వృద్దులు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలిక దినోత్సవం-2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్



మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా సూర్యాపేట కు కొత్తగ వచ్చినప్పుడు అబార్షన్ చేయడం ద్వారా ఒక మహిళ మృతి చెందడం తెలిసి బాధ కలిగిందని చైతన్యవంతమైన సూర్యాపేట జిల్లాలో కూడా ఇలాంటి సంఘటనలు జరగడం దురదృష్టకరమని ఆ రోజే సమాజంలో ఉన్న మహిళా సమస్యలను పరిష్కరించుటకు ఒక వ్యవస్థ రూపంలో దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకొని 'బాలిక చైతన్యం ' పేరిట ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పోలీస్,వైద్య ఆరోగ్యశాఖ,మహిళా శిశు సంక్షేమ శాఖ,విద్యాశాఖ ద్వారా నెలలో నాలుగు వారాల్లో ఏదో ఒక రోజు విద్యార్థులకు సమాజంలో ఉన్న సమస్యలపై,పోషణ,భద్రత, సైబర్ నేరాలు, మహిళా సాధికారత, కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.మహిళలు, బాలికలు ధైర్యంగా ఉండాలని సమాజంలో జరుగుతున్న సంఘటనలు ఎదుర్కోవాలని సోషల్ మీడియాలో ఎవరో తెలియని ఆకతాయిల మాయ మాటలకు, ప్రలోభాలకు గురి చేసి ఫోటోలు తెప్పించుకొని వాటి మార్ఫింగ్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తూ మోసం చేస్తూ భయపెడుతున్నారని అలాంటి సమయంలో మహిళలు భయపడకుండా ధైర్యంగా షీ టీమ్స్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే మీ పేర్లు బయటికి రాకుండా గోప్యంగా ఉంచి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

విద్య ద్వారానే ఏది తప్పు? ఏది ఒప్పు? అని తెలుసుకోవచ్చు అని విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు పొందవచ్చు అని జీవితంలో సామాజికంగా, ఆర్థికంగా స్థిరపడవచ్చు అని అన్నారు.గర్భంలోనే ఆడ శిశువులను గుర్తించి భృణ హత్యలు చేయడం చట్టరీత్యా నేరమని అలాంటి స్కానింగ్ సెంటర్ లపై పి సి పి యన్ డి టి చట్టం ప్రకారం ఇప్పటికే కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లాలో అన్ని స్కానింగ్ సెంటర్లను వైద్య ఆరోగ్య అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారని స్పష్టం చేశారు.

తాను పాఠశాలలు సందర్శించినప్పుడు ఆడపిల్లల నోటుబుక్స్ చాలా చక్కగా రాస్తున్నారని ఇక్కడే వారి భవిష్యత్తు అర్థం అవుతుందని మహిళలు దేనిలో తక్కువ కాదని భవిష్యత్తులో ఏమి అవ్వాలో విద్యార్థి దశలోనే నిర్ణయం తీసుకోవాలని మనకి చాలా దారులు ఉంటాయని వాటిలో ఏ దారిలో వెళ్తే బాగుంటుందో పెద్దలు కుటుంబ సభ్యులు సలహాలు తీసుకొని తెలుసుకోవాలని సూచించారు.సమాజంలో ఉన్న పలు సమస్యలకు ఒకటే ఆయుధం విద్య అని విద్య ద్వారానే లింగ వివక్షత,భ్రూణ హత్యల నిర్మూలన లాంటి పలు మార్పులు తీసుకొని రావచ్చని అందుకే ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని ఒక కార్యాచరణ మొదలుపెట్టి వాటిని సాధించాలని ఈ సందర్భంగా సూచించారు.ఆరోగ్యం మంచిగా ఉంటేనే

మంచి ఆలోచనలు వస్తాయి కాబట్టి మంచి పోషకాహారాన్ని తీసుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని అన్నారు.చదువుకోకపోతే ఆలోచించే శక్తి ఉండదని, అభివృద్ధి ఆగిపోతుందని ఆదాయం కోల్పోతారని దీనితో సమస్యల్లోకి కూరుకొని పోతామని మహాత్మ జ్యోతిబాపూలే చెప్పిన మాటలు ఈసందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.జిల్లాలో గత సంవత్సరం ప్రభుత్వ స్కూల్లో 5200 మంది అడ్మిషన్స్ తీసుకుంటే 2025 -26 సంవత్సరంలో 10,000 మందికి పైగా అడ్మిషన్ పొందటం శుభపరిణామం అని ఇలాగే చదువు పై శ్రద్ధ తీసుకోవటంతో బాటు విద్యార్థుల భవిష్యత్తుపై వారు సొంతంగా ప్రణాళికలు తీసుకునేలా చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.మంచి ఆలోచనలు మనలో మెలిగితే మంచి ఆలోచనలే మాటలుగా మారుతాయని, మాటలే కార్యాచరణగా మొదలు అవుతాయని తద్వారా మంచి అలవాట్లు ఏర్పడి మంచి వ్యక్తిత్వం ఉన్న వారీగా తయారయి మంచి భవిష్యత్ ఉంటుందని మంచి అలవాటులే మంచి భవిష్యత్తును నిర్మిస్తాయని తెలిపారు.జిల్లాలో ఉన్న ప్రతి ఒక్కరూ బాలికలు, మహిళలు రక్షణ కొరకు కృషి చేయాలని వారి సామర్థ్యాలు పెంచేందుకు సహకరించాలని సూచించారు.జిల్లా అదనపు కలెక్టర్ కె సీతారామరావు మాట్లాడుతూ సమాజంలో ఎదుర్కొంటున్న లింగ వివక్షత సమస్యను మొగ్గ దశలోనే నిర్మూలించాలని ఆకాశంలో,అవకాశాలలో నేడు మహిళలు సగభాగం ఉన్నారని అది విద్య ద్వారానే సాధ్యమైందని గ్రామీణ ప్రాంతాలలో మహిళలు విద్య లేకపోవడంతో ఏదైనా సంఘటన జరిగితే భయపడుతున్నారని ఆ సమస్య పట్టణ ప్రాంతంలో తక్కువ ఉందని తెలిపారు.

సోషల్ మీడియాలో యువతులు ఎక్కువగా ఆకర్షణకు గురవుతున్నారని తద్వారా విచక్షణ కోల్పోయి 25 సంవత్సరాలు కంటికి రెప్పలా చూసుకున్న తల్లిదండ్రుల ప్రేమను మర్చిపోయి ఎవరో తెలియని వ్యక్తుల ప్రలోబాలకు గురి అయి భవిష్యత్తును ఆగం చేసుకుంటున్నారని మనల్ని మనం హద్దులో పెట్టుకోని అలాంటి వాటినుండి దూరంగా పెట్టి చదువు పై శ్రద్ధ పెట్టాలని సూచించారు.

వివిధ రంగాల్లో మహిళలు విజయం సాధించారని ఇటీవల 2024 లో ఐపీఎస్ లకు ఎన్నికైన వారిలో 35.5 శాతం (62 మంది ) అలాగే మెడిసిన్ కోర్సు చేసే వాళ్ళు 66.6 శాతం మహిళలు ఉన్నారని అలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని చదువుపై శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాక్షించారు.పాఠశాలలో విద్యార్థినిలు ఆత్మ రక్షణ పొందుటకు మార్షల్ ఆర్ట్స్ అలాగే ఎవరితో ఎలా ప్రవర్తించాలో నేర్పించాలని సూచించారు.మహిళలు,విద్యార్థి నిలకు ఏమైనా సమస్యలు ఏర్పడితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కాల్ చేసి మీ సమస్యను చెప్పితే మీ వివరాలు గోప్యంగా ఉంచి సమస్య పరిష్కరించడం జరుగుతుందని అట్టి టోల్ ఫ్రీ నెంబర్ అన్ని పాఠశాలలో ప్రదర్శించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.అంతకుముందు కేజీబీవీ చివ్వేంల విద్యార్థులు మహిళల జీవితం కళ్ళకు కట్టేలా కళా ప్రదర్శన చేసి చూపించారు. రుద్రమదేవి,కలెక్టర్, పోలీస్, డాక్టర్, రైతు, టీచర్ లాంటి వేషధారణలు ఆకటుకున్నాయి.పోలీసు బృందం వారు మహిళలు,బాలికల రక్షణ, చదువు గొప్పతనం పై పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

డిడబ్ల్యుఓ నరసింహారావు,సి డబ్ల్యూ సి చైర్మన్ రమణ రావు,డిఎంహెచ్ఓ చంద్రశేఖర్, షి టీమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ నీలిమ, జీ సి డి ఓ పూలన్ మాట్లాడారు.వైద్య ఆరోగ్య సిబ్బంది, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 17: శుక్రవారం ఐడిఓసి



కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖల అధికారులు, మెగా కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సేకరణ, మ్యుటేషన్, పరిహార చెల్లింపులు, ప్రాజెక్టు పనుల పురోగతిపై శాఖల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, న్యాయంగా భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని పేర్కొన్నారు.


సమావేశంలో ప్రాజెక్టు సంబంధిత ఫీల్డ్ స్థాయి సమస్యలను అధికారుల ద్వారా సమీక్షించి, తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

సమీక్షా సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి కుసుమ కుమారి,

ఇరిగేషన్, కాటారం, మహాదేవ పూర్ తహసీల్దార్లు నాగరాజు, రామారావు, కాటారం డిటి రామ్మోహన్, మెగా కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి బి సి బంద్ లో పాల్గొనాలని తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర శాఖ పిలుపు

రాజేంద్రనగర్ , భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 17: బీసీ రాజ్యాధికార సాధన ఉద్యమ ఉధృతికి బీసీ రిజర్వేషన్స్ సాధనకై బీసీ జెఏసి ఆధ్వర్యంలో నేడు జరిగే చరిత్రాత్మక బీ సీ బంద్ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్రంలోని అన్ని (33)జిల్లా మండల నగర పట్టణ గ్రామ స్థాయి శాఖల కార్యవర్గం మరియు కుమ్మర కుల,సామాజిక వర్గం రాజకీయాలకు అతీతంగా బీసీ బందు కార్యక్రమం లో క్రియాశీలకంగా పాల్గొనాలని కొల్లూరి అనిల్ కుమార్ ఓ ప్రకటన లో తెలిపారు. బీసీ ల ఐక్యతను చాటే బీసీ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా తెలంగాణ కుమ్మర సంఘం 880/2014 రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శికొల్లూరి అనిల్ కుమార్ కోరారు.



# ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశం పక్కా ఇళ్లు కట్టివ్వడమే ప్రభుత్వ లక్ష్యం ప్రారంభించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి

భారతశక్తి ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 17:

పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టివ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం కరీంనగర్ రూరల్ మండలం బహదూర్ ఖాన్ పేట్ గ్రామంలో



పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, నగరంలోని అన్ని డివిజన్లలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇళ్లు ఇస్తామని చెప్పారు. ప్రజాపాలన లో దరఖాస్తు చేసుకుని భూమి ఉండి అర్హత కలిగిన వారికి ఏదైనా కారణం చేత ఇల్లు మంజూరు కాకపోతే వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇళ్లు నిర్మించి ఇస్తామని, ఇంకా పూర్తి కాలేదని అర్హులకు అవకాశం ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వం అని గుర్తుచేశారు. లబ్ధి దారులు ఆకుల రమ్య రవీందర్ కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిని తిరుపతి, గుర్రం బాపురెడ్డి, బూర్గు తిరుపతి గౌడ్, బుర్ర స్వామి గౌడ్,బుర్ర నారాయణ గౌడ్, కూర నరేష్ రెడ్డి, పల్ల ఆంజనేయులు, తప్పట్ల ఆంజనేయులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలన పథకాలను వినియోగించుకోవాలి: జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ సి.హెచ్.రమేష్ బాబు

భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 17: శుక్రవారం



పేదరిక నిర్మూలన పథకాలకు చెందిన అవగాహన కలిగి ఉండి, వాటిని వినియోగించుకున్నప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్పర్సన్ గౌరవనీయులు శ్రీ సి.హెచ్.రమేష్ బాబు అన్నారు.

న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మునిసిపల్ కార్పొరేషన్ కాన్ఫరెన్స్ హాలులో అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవనీయులు ప్రధాన న్యాయమూర్తిగారు హాజరై ప్రసంగించారు.

ఫోన్ ఇంటర్నెట్ డేటా కోసం నెలకు రెండు వందల రూపాయలు ఖర్చుచేసేవారు ఎందరికో ఇరవై రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ వర్తిస్తుందనే విషయం తెలియదన్నారు. దేశం నుండి మనం ఎం పొందుతున్నాం అనే దానితోపాటు మనం దేశం కోసం ఎం చేస్తున్నాం, ఎంత బాధ్యతగా జీవిస్తున్నాం అనేది ఆలోచించుకోవాలని హితవు పలికారు.

లేబర్ కార్డులు, ఈ- శ్రమ కార్డులు తీసుకోవాలని, అందుకు లేబర్ ఆఫీసర్లు సహకరించాలని సూచించారు. ఉచిత న్యాయసహాయానికి అర్హులు ఎవరైనా సరే న్యాయసేవాధికార సంస్థను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీ ఏ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు శ్రీ ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి, లేబర్ ఆఫీసర్ వినోద, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ శ్రీమతి కే.అక్షయ, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరేష్ కుమార్, ఆటో డ్రైవర్ల సంగం అధ్యక్షులు హైమద్, వంశీకృష్ణ, కొత్తగూడెం శ్రీను, హమాలీ యూనియన్ అధ్యక్షులు శ్రీను, ఏ ఐ టి యు సి నాయకులు రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద జర్నలిస్టు సంఘాల ధర్నా

సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, అక్టోబర్ 17:

ఆంధ్రప్రదేశ్‌లో 'సాక్షి' మీడియాపై, ఎడిటర్ ఆర్.ధనుంజయ్‌రెడ్డిపై అక్కడ పోలీసులు నమోదు చేస్తున్న అక్రమ కేసులను నిరసిస్తూ శుక్రవారం జిల్లాలో పలుచోట జర్నలిస్టు సంఘాలు నిరసన కార్యాక్రమాలు చేపట్టాయి. నోటీసుల పేరుతో ఎడిటర్ ఆర్.ధనుంజయ్‌రెడ్డిని పోలీసులు వేధింపులకు గురి చేయడాన్ని జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు, పలురాజకీయ పార్టీల నేతలు నిరసన తెలిపారు. సంగారెడ్డిలో పలు జర్నలిస్టు సంఘాల ఆధ్వర్యంలో జర్నలిస్టులు



కలెక్టరేట్ ముందు ధర్న, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పత్రికా స్వేచ్ఛను కాలరాస్తున్న ఏపీ సర్కారు తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నోటీసుల పేరుతో అక్కడి పోలీసులు రాజ్యాంగానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు బండారి యాదగిరి మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎత్తి చూపుతున్న 'సాక్షి' మీడియాను ఏపీలోని చంద్రబాబు సర్కారు అణిచి వేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. 'సాక్షి'పై, ఎడిటర్ ఆర్.ధనుంజయ్‌రెడ్డిపై అక్రమ కేసులు కేసులు పెడుతున్నారని విమర్శించారు. నోటీసుల పేరుతో అక్కడి పోలీసులు వేధింపులకు గురి చేస్తున్నారని అన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పోలీసులు వ్యవహరిస్తున్న తీరును ప్రజాస్వామ్య వాదులందరు ఖండిస్తున్నారని పేర్కొన్నారు. ఇది పత్రికా స్వేచ్ఛపై జరుగతున్న దాడిగానే భావిస్తున్నామని పేర్కొన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పత్రికల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మీడియాను కట్టడి చేసేందుకు తప్పుడు కేసులు పెడుతూ జర్నలిస్టులను భయభ్రాంతులకు గురి చేయడం ఏమాత్రం సరికాదని అన్నారు. చంద్రబాబు సర్కారు తన తీరు మార్చుకోని పక్షంలో జర్నలిస్టులు తమ ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు అనీల్, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర నాయకులు పానుగంటి కృష్ణ, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు అసోసియేషన్ (టెంజు) జిల్లా అధ్యక్షుడు అక్కపల్లి యోగానందరెడ్డి, టీయూడబ్ల్యూజే 143 రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.శ్రీధర్‌గౌడ్, కందిలి ఎడిటర్ సురకంటి రాజేందర్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు శివ, కాకోల్ల నాగరాజు, నాగేష్‌గౌడ్, శివశంకర్‌రావు, సాయినాథ్, వీరేందర్, అన్వర్, విల్సన్, పరంజ్యోతి, ఈశ్వర్ , రాజు, విజయ్‌రావు, యాదగిరి, 'సాక్షి' బ్యూరోఇన్‌చార్జి పి.బాలప్రసాద్, స్టాఫ్ ఫొటోగ్రాఫర్ శివప్రసాద్, రిపోర్టర్లు రాజశేఖర్, రామలింగుబాలయ్య, ఆంజనేయులు, వెంకటేశం, నర్సింలు, ప్రశాంత్‌గౌడ్, నర్సింలు, శ్రీనాథ్, వేణు, నగేష్, నవాజ్, సాక్షి టీవీ రిపోర్టర్లు మహేష్, ప్రదీప్, నరేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు సంక్షేమ శాఖ పోషణ మాస ముగింపు ఉత్సవాలు :శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, భారత శక్తి, అక్టోబర్ 17:శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాస ముగింపు ఉత్సవాలలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, పోషణ మాసంలో రాష్ట్ర స్థాయిలో మన జిల్లాకు 4వ స్థానం లభించడం పట్ల మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ సిబ్బందిని అభినందించారు.చిన్నారులు వ్యాధుల బారిన పడకుండా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దే బాధ్యత అంగన్‌వాడి సిబ్బందిపై ఉందని తెలిపారు. తల్లి, బిడ్డ ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని సూచించారు.ఇళ్లలో సహజసిద్ధంగా లభించే మునగ, కరివేపాకు వంటి ఆకు కూరలను ఆహారంలో చేర్చుకోవాలని, ఇవి శరీరానికి పుష్టి, శక్తిని అందిస్తాయని చెప్పారు.తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి అత్యంత శ్రేయస్కరమని, ఆహార అలవాట్లపై మహిళల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు. గర్భిణీలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు తగిన ఆహారం, పోషకాహారం గురించి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాల్లో భూపాలపల్లి జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలు, వసతి గృహాల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు నెల రోజుల పాటు నిర్వహించిన పోషణ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించారని తెలిపారులి.పోషణ లోపం ఉన్న చిన్నారులను గుర్తించి, వారిని పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఇలాంటి పిల్లల ఆరోగ్య పరిరక్షణపై అంగన్ వాడి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.పిల్లల ఎత్తు, బరువును ఎప్పటికప్పుడు పరిశీలించి ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఆరోగ్యవంతమైన సమాజం కోసం అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ క్రమంలో చిన్నారులకు బాలామృతం, న్యూట్రిషన్ సప్లిమెంట్లు అందించడంలో నిర్లక్ష్యం లేకుండా చూడాలని సూచించారు. అంగన్ వాడి కేంద్రాలు పిల్లల అభివృద్ధి కేంద్రాలుగా, ప్రీ స్కూల్ల తరహాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.నెల రోజుల పాటు షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు నిర్వహించిన అంగన్ వాడి సిబ్బందిని అభినందించారు. అంగన్ వాడి సేవల్లో భూపాలపల్లి జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు.అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, సంక్షేమ అధికారి మల్లీశ్వరి, వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, మెప్మా పీడీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దరఖాస్తులకు నేడు చివరి రోజు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,అక్టోబర్ 17 (భారత శక్తి): నిర్మల్ జిల్లా లోని (47) మద్యం దుకాణాల కు నేడు ఒక్క రోజు సాయంత్రం వరకు (160) దరఖాస్తులు వచ్చాయని, నేటి వరకు మొత్తం (306)



దరఖాస్తులు వచ్చాయని. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారీ, నిర్మల్ తెలిపారు. రేపు 18.10.2025 నాడు దరఖాస్తు లకు చివరి రోజు అని తెలిపారు. రేపు చివరి రోజు దరఖాస్తులు మరింత ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దరఖాస్తు దారులకు ఏ ఇబ్బంది రాకుండా ఐదు (5) కౌంటర్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన్నట్లు తెలిపారు.

అదే విధంగా ఎస్బిఐ బ్రాంచ్ ప్రత్యేక కౌంటర్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.గత పాలసీ లో చివరి తేదీ న (701) దరఖాస్తులు వచ్చాయని ఈసారి ఆ సంఖ్య మరింత పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.రేపు చివరి రోజు న ఉదయం 10.00 నుంచే ముందు గానే దరఖాస్తులు దాఖలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

01.12.2023 నుంచి 30.09.2025 వరకు గెజిట్ సీరియల్ నెంబర్ 1 నుంచి 47 వరకు (22) నెలల కాలం లో ప్రతి మద్యం షాపు ద్వారా జరిగిన క్రయ విక్రయాలు జిల్లా ఎక్సైజ్ కార్యాలయం నోటీస్ బోర్డు లో పెట్టడం జరిగింది. అడిగిన వారికి వాట్సాప్ ద్వారా పూర్తి వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు.

దరఖాస్తులను జిల్లా కార్యాలయం లో ఉచితంగా ఇస్తామని తెలిపారు.

దరఖాస్తులను రేపు అక్టోబరు 18 తేదీ సాయంత్రం వరకు స్వీకరిస్తారు.అక్టోబరు 23న మద్యం దుకాణాల దరఖాస్తులను లాటరీ పద్ధతి లో డ్రా ద్వారా జిల్లా కలెక్టరు గారి ఆధ్వర్యంలో ఎంపిక చేస్తారు.ప్రతి దరఖాస్తుకు ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, మరియు మూడు (3) కలర్ పాస్పోర్ట్ సైజ్ ఫోటో లు జత చేయాలి. ప్రతి దరఖాస్తు వెంబడి రూ.3,00,000/- (మూడు లక్షలు) దరఖాస్తు రుసుంగా నాన్ రిఫండబుల్ ఫీ చెల్లించాలి.

ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైన వేయడాని అవకాశం ఉంటుంది.

ఒకరు ఎన్ని మద్యం దుకాణాలకైనా దరఖాస్తులను వేయడానికి అవకాశం

కల్పించారు. డిడి లేద చలాన్లను "జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్అధికారి, నిర్మల్ పేరు మీద ( District Prohibition and Excise Officer, Nirmal' Commissioner Prohibition and Excise, Telangana at Hyderabad% " పేరున తీయాల్సి ఉంటుంది.

దరఖాస్తు ఫారాలను జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్-అధికారి నిర్మల్, 2వ అంతస్తు. రూం నెం.13 లోని, IDOC, కలెక్టరేట్, నిర్మల్ లొ దాఖలు చేయాలని ఒక ప్రకటన లొ తెలిపారు. మరిన్ని వివరాలు తెలుసుకోవడానికి ఈ దిగువ ఫోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# కామారెడ్డి పట్టణ బీజేపీ ఓబిసి మోర్చా కార్యవర్గ ఎన్నిక

కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) అక్టోబర్ 17: గౌరవ శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం కామారెడ్డి పట్టణ బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గాన్ని బీజేపీ ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ఉప్పు లక్ష్మీపతి



ప్రకటించడం జరిగింది. ఉపాధ్యక్షులుగా: మహేందర్,గోపాల్ రావు, రాజేందర్ రావు, నల్లనాగుల సురేష్, ఆనంద్ రావు, రామచంద్రం, ప్రధాన కార్యదర్శులుగా: శ్రీకాంత్ గౌడ్, శ్రీకాంత్ కార్యదర్శిలుగా: బస్వలింగం,వెంకటరమణ, సుధాకర్ రావు, మధు, %ూ%.లక్ష్మీపతి, రామకృష్ణ, కోశాధికారిగా అశోక్, కార్యవర్గ సభ్యులుగా: రమేష్, స్వామి, రాము, %ూ%.సాయికుమార్,ప్రసాద్, నర్సింలు, రాధాకృష్ణ,సి.సాయికుమార్, నర్సింలు, శ్రీనివాస్ రావు, జి. రామకృష్ణ, నరసింహ రాజు, కే. రజినీకాంత్,బి. రాజు, జి. సతీష్, బి. నవీన్, ఏ.లక్ష్మీకాంత్ లను నియమిస్తున్నట్టు తెలియజేశారు.

పట్టణ బీజేపీ ఓబీసీ మోర్చా నూతన కార్యవర్గాన్ని పట్టణ బీజేపీ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ శాలువాలతో సన్మానం చేయటం జరిగింది. బీజేపీ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేస్తూ పార్టీ పటిష్టతకు అందరం కలిసి ముందుకు సాగాలని అన్నారు.

# తెలంగాణ బీసీ జేపసీ ఆధ్వర్యంలో బీసీలరిజర్వేషన్ల పై జరుగుతున్న అన్యాయాలకు, వ్యతిరేకంగా తెలంగాణ బీసీ బంద్.

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 17 (భారత శక్తి): భైంసా పట్టణంలోని వ్యాపార సంఘాలు, విద్యా సంస్థలు, ప్రైవేట్ వ్యాపారస్తులందరికీ, హృదయా పూర్వకంగా నమస్కారములు.. నేడు అనగా 18.10.2025.న తెలంగాణ బీసీ జేపసీ ఆధ్వర్యంలో బీసీలరిజర్వేషన్ల పై జరుగుతున్న అన్యాయాలకు, వ్యతిరేకంగా తెలంగాణ బీసీ బంద్ కార్య క్రమం నిర్వహించడం, జరుగుతుంది కావున.అన్ని బీసీ కుల సంఘాలు, మరియు ఇతరత్ర వ్యాపార సంఘాలు పూర్తిగా మద్దతు ఇవ్వగలరని విజ్ఞప్తి. ఇ బీసీ బంద్ కార్య క్రమం నకు అన్ని రాజకీయ పార్టీలు వివిధ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగినది కావున అన్ని వర్గాలు ఇ బీసీ బంద్ కు మద్దతు ఇవ్వగలరని కోరారు. ఈ కార్యక్రమంలో సుంకేట పో శెట్టి తెలంగాణ బీసీ జేపసీ భైంసా డివిజన్ కన్వీనర్ పాల్గొన్నారు.

# చెత్త తొలగింపులో హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ యంఎస్ డబ్ల్యూ లిమిటెడ్ (రాంకీ) నిర్లక్ష్యం

* నోటీసులు జారీ చేసిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్
* నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉదయం 09.30 గంటల కల్లా వ్యర్థాలను తొలగించాలని హుకుం.
* ఆదేశాలను బేఖాతరు చేస్తే హెవీ పెనాల్టీలతో పాటు చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరిక




హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి): నగరంలోని చెత్త సేకరణ కార్యకలాపాల్లో ఆలస్యం,నిర్లక్ష్యం కారణంగా జీహెచ్ఎంసీ హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ యంఎస్ డబ్ల్యూ లిమిటెడ్ (రాంకీ) కు శుక్రవారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ నోటీసు జారీ చేశారు.నగర వ్యాప్తంగా ఉన్న 2,532 గార్బేజ్ వల్నరెబుల్ పాయింట్ (జీవీపీస్) లలో,అలాగే బిన్ పాయింట్ లలో ప్రతి రోజూ ఉదయం 10.30 గంటల కల్లా చెత్తను ఒప్పందం మేరకు సంస్థ తప్పనిసరిగా తొలగించాలి. అక్టోబర్ 16 నగర వ్యాప్తంగా ఉన్న 2,532 గార్బేజ్ వల్నరెబుల్ పాయింట్ (జీవీపీఎస్) లలో కేవలం 1,879 మాత్రమే నిర్దేశిత సమయంలో తొలగించింది. నిర్దేశిత సమయంలో జీవీపీ,బిన్ పాయింట్ లలో చెత్తను తొలగించడంలో హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ మున్సిపల్ సాలిడ్ వేస్ట్.లిమిటెడ్ సంస్థ వైఫల్యం చెందుతుంది.అలాగే నగరంలో ప్రతిపాదించిన 2,000 సెకండ్ స్టోరేజ్ బిన్లలో 850 బిన్ లను మాత్రమే ఏర్పాటు చేసింది. మిగిలిన బిన్లను వెంటనే ఏర్పాటు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆదేశించారు. నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా ఉదయం 09.30 గంటల కల్లా వ్యర్థాలను తొలగించాలని కమిషనర్ సంస్థను ఆదేశించారు. ఈ ఆదేశాలను పాటించకపోతే, ఒప్పందంలోని నిబంధనల ప్రకారం హెవీ పెనాల్టీలు విధించడంతో పాటు చర్యలు తీసుకుంటామని జీహెచ్ఎంసీ నోటీస్ లో హైదరాబాద్ ఇంటిగ్రేటెడ్ యంఎస్ డబ్ల్యూ లిమిటెడ్ సంస్థను జీహెచ్ఎంసీ కమిషనర్ హెచ్చరించారు.



నిజామాబాద్ కాంగ్రెస్ నాయకుల సమావేశంలో

## మాజీ మేయర్ చిగిరింత పారిజాత

నిజామాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి): ఏఐసీసీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా నిజామాబాద్ జిల్లా రూరల్ నియోజకవర్గం ఎ,బి బ్లాక్ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి. ఈ సమావేశంలో ఏఐసీసీ పరిశీలకులు రిజ్వాన్ అర్షద్, పిసిసి ఆర్గనైజర్లు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, డా.రవి బాబు, డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డా.భూపతి రెడ్డి, మాజీ చైర్మన్లు కె నగేష్ రెడ్డి, మార చంద్ర మోహన్, పిసిసి మెంబర్ శేఖర్ గౌడ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహిర్ బెన్, ముఖ్య నాయకులు,అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్, అక్టోబర్ 17 (భారత శక్తి): హయత్ నగర్ డివిజన్లోని బంజారా కాలనీలో ఉన్నటువంటి హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అభివృద్ధి పనుల్లో వేగవంతం పెంచి వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో ఏఈ హేము నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసమై..నేటి బంద్ ను విజయవంతం చేద్దాం



ఎల్బీనగర్, అక్టోబర్ 17 (భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు తీవ్రంగా కృషి చేస్తుంది. కానీ కొంతమంది కోర్టుకు వెళ్లి అడ్డుకోవడం,కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడం తదితర పరిణామాలతో..42 శాతం రిజర్వేషన్ల విషయంలో ఇక క్షేత్రస్థాయి నుంచి, ప్రజల మమేకంతో పోరాటానికి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. 'ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ సాధ్యం కాదు' అనే పరిస్థితులు ఏర్పడ్డాయి.బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 18న నేడు చేపట్టిన రాష్ట్ర బంద్ కు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపింది. కావున ఈ బంద్ లో ప్రజలందరూ భాగస్వామం కావాలని కోరుకుంటున్నానని, ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని..శాంతియుతంగా మన నిరసనను తెలియజేయాలని మధుయాష్కి గౌడ్,చైర్మన్, క్యాంపెయిన్ కమిటీ, టీపీసీసీ మాజీ పార్లమెంట్ సభ్యులు ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సూచించారు.



## 42 శాతం బీసీ రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా ఇవ్వాలి: ఆర్.కృష్ణయ్య

ఎల్బీనగర్, అక్టోబర్ 17 (భారత శక్తి): నేడు జరుపబోయే బీసీ బంద్‌కు మద్దతుగా పాదయాత్ర చేపట్టారు మాజీ ఎమ్మెల్యే, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య. శుక్రవారం ఈ పాదయాత్ర దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా నుండి ముసారాంబాగ్ చౌరస్తా వరకు సాగింది.బీసీ హక్కుల కోసం బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పాదయాత్ర జరిగింది. దిల్‌సుఖ్‌నగర్ చౌరస్తా వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్రలో వందలాది మంది బీసీ సంఘాలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు."బీసీలకు రాజకీయ ప్రాధాన్యం ఇవ్వాలి...సరైన వాటా ఇవ్వాలి..." అంటూ నినాదాలు వినిపించాయి."బీసీ సమాజం పట్ల నిర్లక్ష్యం ఆపాలని, బీసీలకు సమాన హక్కులు కల్పించేవరకు మా పోరాటం కొనసాగుతుంది" అని ఆర్.కృష్ణయ్య తెలిపారు.

## హెచ్.ఎం.డీ. ఏ. ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్...

* విజయ డయాగ్నొస్టిక్ వారి సహకారంతో విజయవంతంగా కార్యక్రమం..
* ఉద్యోగస్తులకు రాయితీ ప్రకటన..



హైదరాబాద్, అక్టోబర్ 18 (భారత శక్తి) : హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో విజయ డయాగ్నస్టిక్ సెంటర్ వారి అనుబంధ భాగస్వాములు అయిన అమెరికన్ లేసర్ ఐ హాస్పిటల్, క్లోవ్ డెంటల్ సహకారంతో ఉచిత మినీ హెల్త్ చెక్అప్, కంటి, దంత పరీక్షా శిబిరం నిర్వహించారు. జరిగిన ఈ రెండు రోజుల శిబిరాన్ని అక్టోబర్ 16, 17 తేదీల్లో హెచ్.ఎం.డీ. ఏ. కార్యాలయం, అమీర్ పేట్, హైదరాబాద్ లో నిర్వహించారు. శ్రీవత్స కోట, ఐ.ఏ.ఎస్ జాయింట్ మెట్రోపాలిటన్ కమిషనర్ (జనరల్), సెక్రటరీ (ఎఫ్. ఏ.సీ.), హెచ్.ఎం.డీ. ఏ. 16 అక్టోబర్ 2025న ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ.. ఈ సేవా శిబిరంలో హెచ్. ఎం .డీ. ఏ. లో పని చేస్తున్న 150 మందికి పైగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొని సాధారణ ఆరోగ్య పరీక్షలు, ప్రత్యేకంగా కంటి, దంత పరీక్షల సదుపాయాన్ని పొందారు. ఈ సందర్భంగా, విజయ డయాగ్నస్టిక్ సెంటర్ శిబిరంలో నమోదు చేసుకున్న ఉద్యోగులకు వారి సమగ్ర హెల్త్ చెక్అప్ ప్యాకేజీలపై 50శాతం నుండి 65 శాతం వరకు రాయితీని ప్రకటించారు. ఈ కార్యక్రమం ఉద్యోగులకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. ఉద్యోగుల ఆరోగ్య అవగాహన, శ్రేయస్సును పెంపొందించడంలో హెచ్.ఎం.డీ.ఏ. చేపట్టిన ఈ ప్రయత్నానికి విస్తృతంగా ప్రశంసలు లభిస్తున్నాయి. ఇటువంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలు సంస్థలు తమ ఉద్యోగుల పట్ల చూపించే దీర్ఘకాలిక పరిగణనకు ఇది నిదర్శనంగా నిలుస్తుందని తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లను సాధించి తీరుతాం

* మామిడి రామకృష్ణ గౌడ్



ఎల్బీనగర్, అక్టోబర్ 17 (భారత శక్తి): నేటి తెలంగాణ రాష్ట్ర బంద్ లో సకల జనులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర బీసీ నాయకులు, నూతన గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడి రామకృష్ణ గౌడ్ అన్నారు.శుక్రవారం ఆర్కేపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన కులాలు, సంఘాలు, మేధావులు, యువత,మహిళలు, కార్మికులు, ప్రభుత్వ, ప్రైవేట్,ఉద్యోగులు ముఖ్యంగా రాజకీయ పార్టీలు,బంద్ లో పాల్గొని విజయంతం చేయాలన్నారు. అవసరమైతే చట్టసవరణ చేసి,స్థానిక సంస్థలల్లో, చట్ట సభల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు చేస్తారని ప్రశ్నించారు.

## భాజపా నేతలు దిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలి: భట్టి విక్రమార్క



ఖమ్మం, అక్టోబర్ 18 (భారత శక్తి) : బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఖమ్మంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ...!



ఎల్బీనగర్, అక్టోబర్ 17 (భారత శక్తి): జూబ్లీహిల్స్ అభివృద్ధి కొరకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించాలనే లక్ష్యంతో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బిజెపి కార్పొరేటర్లతో కలిసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఎన్నికల ప్రచార కార్యాచరణ స్థానిక నాయకులకు, కార్యకర్తలకు వివరించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ప్రజలకు చేసిందేమీ లేదని, కేవలం రాజకీయాల లబ్ధి కోసమే ఎంఐఎం లాంటి పార్టీలతో కలిసి చేస్తున్న కుటీల రాజకీయాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని వారు తెలిపారు.

## 18న తెలంగాణ బంద్ .. అఖిలపక్ష, బీసీ సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ



హైదరాబాద్, అక్టోబర్ 18 (భారత శక్తి) : బీసీ రిజర్వేషన్ల పరిరక్షణే ధ్యేయంగా ఈనెల 18న తెలంగాణ బంద్‌కు బీసీ సంఘాల ఐకాస పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో బంద్‌కు మద్దతుగా అఖిలపక్ష, బీసీ సంఘాలు హైదరాబాద్‌లో ముందస్తు సంఘీభావ ర్యాలీ నిర్వహించాయి. బషీరాబాగ్ కూడలి నుంచి ట్యాంక్ బండ్‌పై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. బీసీ ఐకాస చైర్మన్ ఆర్.కృష్ణయ్య, తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు కోదండరాం, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బీసీ ఐకాస వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, రిజర్వేషన్ల అంశాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట సవరణ చేయాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. జనాభాలో సగభాగానికి పైన ఉన్న బీసీలకు తప్పకుండా రిజర్వేషన్లు అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. శనివారం జరిగే తెలంగాణ బంద్‌లో పార్టీలు, సంఘాలకు అతీతంగా శ్రేణులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# ప్రజల్లోకి కవిత... అక్టోబర్ 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర'

హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి) : తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మరోసారి ప్రజల్లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకుని, ప్రభుత్వ హామీల అమలుపై దృష్టి సారించే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 'జాగృతి జనయాత్ర' చేపట్టనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఈ యాత్ర ప్రారంభం కానున్నట్లు జాగృతి నాయకులు అధికారికంగా వెల్లడించారు. ఈ యాత్రకు సంబంధించిన కార్యాచరణపై చర్చించేందుకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా జాగృతి విస్తృత స్థాయి సమావేశం జరిగింది. జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీకి రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్, నరేష్, అర్చన సేనపతి హాజరయ్యారు. యాత్రను విజయవంతం చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై జిల్లా ముఖ్య నాయకులతో వీరు సమీక్ష నిర్వహించారు. సామాజిక తెలంగాణ సాధన, బీసీ రిజర్వేషన్ల పెంపు, ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల అమలు వంటి ప్రధాన డిమాండ్లతో కవిత ప్రజల ముందుకు వెళ్లనున్నారని నాయకులు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ... నిరుద్యోగులు, రైతులు, మహిళలు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాగృతి జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్యతో పాటు రాష్ట్ర స్థాయి నేతలు ముస్తఫా, రామకోటి, రాము యాదవ్, నవీన్ గౌడ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ పురోగతికి నదులే రహదారులు : ప్రధాని మోదీ

ఢిల్లీ, అక్టోబర్ 17 (భారత శక్తి) : భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం, తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 201314లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 202425 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు. అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి వంటి టెర్మినళ్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

## హెచ్–1బీ ఫీజుల పెంపు: ట్రంప్ సర్కార్‌ను కోర్టుకు లాగిన చాంబర్ ఆఫ్ కామర్స్

అమెరికా, అక్టోబర్ 17 : వలస విధానాలపై దూకుడుగా వ్యవహరించే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఒక సంచలన నిర్ణయానికి ఆయన సొంత దేశంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కొత్త హెచ్1బీ వీసా దరఖాస్తులపై ఏకంగా లక్ష డాలర్ల (సుమారు రూ.88 లక్షలు) ఫీజు విధించాలన్న ఆయన ప్రతిపాదనను సవాలు చేస్తూ, దేశంలోని ప్రముఖ వాణిజ్య సంస్థ 'యూఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్' న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఈ మేరకు కొలంబియా జిల్లా కోర్టులో గురువారం దావా దాఖలు చేసింది. ట్రంప్ సర్కార్ నిర్ణయం అమెరికా ఆవిష్కరణలను, పోటీతత్వాన్ని దెబ్బతీసేలా ఉందని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని తన పిటిషన్‌లో పేర్కొంది. సెప్టెంబర్ 19న ట్రంప్ జారీ చేసిన ఈ ప్రకటన ఇమ్మిగ్రేషన్, జాతీయత చట్టాన్ని ఉల్లంఘిస్తోందని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆరోపించింది. వీసాలపై కాంగ్రెస్‌కు ఉన్న అధికారాన్ని అధ్యక్షుడు అతిక్రమించారని స్పష్టం చేసింది. ఈ వ్యాజ్యంలో హోంల్యాండ్ సెక్యూరిటీ, విదేశాంగ శాఖలతో పాటు వాటి కార్యదర్శులను ప్రతివాదులుగా చేర్చింది. ఈ నిర్ణయంపై చాంబర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ నీల్ బ్రాడ్లీ మాట్లాడుతూ, "ఈ భారీ ఫీజు వల్ల స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా సంస్థలు విదేశీ నిపుణులను నియమించుకోవడం దాదాపు అసాధ్యంగా మారుతుంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. అధ్యక్షుడికి విస్తృత అధికారాలు ఉన్నప్పటికీ, కాంగ్రెస్ చేసిన చట్టాలను ఆయన ఉల్లంఘించలేరని చాంబర్ తన వాదన వినిపించింది. హెచ్1బీ వీసా హోల్డర్లు అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఎంతో మేలు చేస్తున్నారని, వారు కొత్త ఉద్యోగాలు సృష్టించడంతో పాటు అమెరికన్ల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే ఆవిష్కరణలకు కారణమవుతున్నారని తెలిపింది. ట్రంప్ తాజా నిర్ణయం ఈ ప్రగతిని తారుమారు చేస్తుందని హెచ్చరించింది. ఈ నిబంధన వల్ల అత్యధికంగా నష్టపోయేది భారతీయ నిపుణులే. ఇటీవలి కాలంలో జారీ అయిన మొత్తం హెచ్1బీ వీసాలలో 71 శాతం భారతీయులవే కావడం గమనార్హం. ఒకవైపు అమెరికా ఇలాంటి కఠిన నిబంధనలు విధిస్తుండగా, మరోవైపు చైనా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులను ఆకర్షించేందుకు 'కే వీసా' పేరుతో కొత్త వర్క్ పర్మిట్‌ను ప్రకటించడం అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది.

## ఏపీ పర్యటన ఎంతో తృప్తి కలిగించిందని ప్రధాని చెప్పారు: సీఎం చంద్రబాబు

అమరావతి, అక్టోబర్ 17 (భారత శక్తి) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న రాష్ట్రంలో జరిపిన పర్యటన అత్యంత విజయవంతం కావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లను విజయవంతంగా పూర్తి చేసిన మంత్రులు, అన్ని శాఖల అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్రంలో పర్యటించడం ఇది నాలుగోసారని చంద్రబాబు గుర్తుచేశారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో జరిగిన ఈ పర్యటనలో భాగంగా, కర్నూలులో ఏర్పాటు చేసిన 'సూపర్ జీఎస్టీసూపర్ సేవింగ్స్' బహిరంగ సభ దిగ్విజయమైందని, ప్రజల్లోకి మంచి సందేశాన్ని పంపిందని ఆయన పేర్కొన్నారు. వివిధ శాఖల అధికారులు పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే ప్రధాని పర్యటన విజయవంతమైందని సీఎం ప్రశంసించారు. ప్రధాని మోదీ కూడా ఈ




పర్యటనను ఎంతో ఆస్వాదించారని, ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని చంద్రబాబు వెల్లడించారు. ముఖ్యంగా, శ్రీశైల మల్లికార్జున స్వామివారి దర్శనం తనకు ఎంతో సంతృప్తిని, ఆనందాన్ని ఇచ్చిందని ప్రధాని మోదీ తనతో చెప్పినట్లు ముఖ్యమంత్రి వివరించారు. అదేవిధంగా, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'సూపర్ జీఎస్టీ' కార్యక్రమాలపై కూడా ప్రధాని ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారని తెలిపారు. ఈ నేపథ్యంలో, జీఎస్టీపై నెల రోజుల పాటు చేపట్టిన కార్యక్రమాలు, వాటి ఫలితాలపై ఒక సమగ్రమైన పుస్తకాన్ని ప్రచురించాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

## హైదరాబాద్‌లోని పలు ఫారెక్స్ సంస్థల్లో ఈడీ తనిఖీలు

హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి) : హైదరాబాద్ నగరంలోని పలు ఫారెక్స్ సంస్థలపై ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి లైసెన్స్ లేకుండానే ఈ సంస్థలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయనే ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫారెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు సోదాలు జరిపారు. గతంలో ఆర్బీఐ అధికారులు జరిపిన సోదాల్లో ఈ సంస్థల్లో అవకతవకలు వెలుగుచూడటంతో, ఈడీ కూడా తనిఖీలు చేపట్టింది. ఆర్బీఐ అనుమతులు లేకుండా, బోగస్ పత్రాలతో ఈ సంస్థలు నిర్వహిస్తున్నట్లు సోదాల్లో తేలింది. కొన్ని ఫారెక్స్ సంస్థలు అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారం చేస్తున్నట్లు ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. పలు సంస్థలు ఫెమా నిబంధనలను ఉల్లంఘించినట్లు ఈడీ పేర్కొంది. ఈ దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్‌లతో పాటు రూ. 11.99 లక్షల నగదు, రూ. 26.77 లక్షల విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు తెలిపారు.

## యువతలో స్ఫూర్తిని నింపనున్న సర్దార్ @ 150 యూనిటీ మార్చ్ : కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి) : మై భారత్ పోర్టల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సర్దార్ @150 యూనిటీ మార్చ్ కార్యక్రమం యువతలో స్ఫూర్తిని నింపనున్నట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగించారు. దేశ నిర్మాణం దిశలో యువతే కీలకమన్నారు. త్వరలో నిర్వహించనున్న సర్దార్ @150 యూనిటీ మార్చ్ కార్యక్రమంలో యువత, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు చురుగ్గా పాల్గొనాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్@150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ పోర్టల్ నేతృత్వంలో దేశ వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించనున్నట్లు



తెలిపారు. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గ దర్శకత్వం వహించారు. ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందువరుసలో నిలవాలని సూచించారు. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం కావడంలో సర్దార్ పటేల్ చరిత్రాత్మకమైన పాత్రను పోషించారని ప్రస్తావించారు. ఆయన దార్శనికతతో, దృఢసంకల్పంతో పూనుకోకపోతే భారత్‌లో హైదరాబాద్ విలీనం సాధ్యమయ్యేదే కాదు అని మంత్రి స్పష్టం చేశారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం, ఆయన నాయకత్వం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శ భావనలను ఒక ఉత్సవంగా జరుపుకునే కార్యక్రమమే సర్దార్@150 యూనిటీ మార్చ్ అని మంత్రి అభివర్ణించారు. ఎమ్ వై భారత్ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ (ఇన్‌ఛార్జి) అన్షుమన్ ప్రసాద్ దాస్, ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టర్ ఎం.రామకృష్ణ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. వచ్చే నెల 11న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు

హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి) : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్నందున, ఆ రోజు నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 21 వరకు నామినేషన్లకు తుది గడువు ఉంది. వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నాయి.

## కేసీఆర్ దూరదృష్టికి మెడికల్ డివైసెస్ పార్క్.. నూతన కెమిస్ట్రీ ల్యాబ్ ప్రారంభంలో కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి) : మన దేశంలో వాడే మెడికల్ పరికరాలు 80 శాతం వరకు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని.. అలా కాకుండా మన దగ్గరే ఎందుకు ఈ ఉత్పత్తి చేయాలని లక్ష్యంతో కేసీఆర్ ప్రభుత్వంలో ఈ మెడికల్ డివైసెస్ పార్క్ ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలోని సుల్తాన్‌పూర్ మెడికల్ డివైసెస్ పార్క్‌లో హ్యూవెల్ సంస్థ ఏర్పాటు చేసిన నూతన కెమిస్ట్రీ ల్యాబ్‌ను కేటీఆర్ ప్రారంభించారు. మన దేశంలో ఉత్పత్తి అయితే ధర కూడా తగ్గి, సామాన్యుడికి ఇవన్నీ అందుబాటులోకి వస్తాయన్న ఉద్దేశంతోనే దీనిని ఏర్పాటు చేశామని చెప్పారు. పార్క్ ఏర్పాటుకు ముందు సుల్తాన్‌పూర్ ఏరియాలో స్టోన్ క్రషర్లు, మెటల్ క్రషర్లు, కొంత ఖాళీ జాగా తప్ప ఏమీ లేదని గుర్తుచేశారు. కానీ.. ఇప్పుడు ఇక్కడికి వస్తే వేల మంది పని చేస్తుండడం,




అనేక పరిశ్రమలు రావడం చూసి చాలా సంతోషం అనిపించింది, ఇక్కడ జరిగిన పరిశోధనలు, ప్రవేశపెట్టిన ఉత్పత్తులు చూస్తే తనకు విశ్వాసం కలిగిందని తెలిపారు. కోవిడ్ సమయంలో ఆర్టీపీసీఆర్ టెస్ట్‌లకు, కోవిడ్ కిట్స్‌కు విపరీతమైన గిరాకీ, డిమాండ్ ఉండేదని.. ఆ రోజుల్లో టెస్ట్ కిట్ కావాలంటే చాలా పెద్ద ఎత్తున ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. కానీ.. హ్యూవెల్ సంస్థకు చెందిన శిశిర్, రచన, వారి బృందం మొత్తం కలిసి అప్పట్లో రూ.6వేలు ఖర్చయ్యే ఒక టెస్ట్ ధరను కేవలం రూ.12 కు తగ్గించామని చెప్పడం అద్భుతమని కొనియాడారు.

## కార్పొరేట్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గొద్దు.. అధికారులకు CM రేవంత్ ఆదేశం

హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి) : పేదలకు మెరుగైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తొలి దశలో ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టి సారించాలని చెప్పారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాల కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని అన్నారు. ప్లే గ్రౌండ్, అవసరమైన తరగతి గదులతోపాటు మంచి వాతావరణం ఉండేలా చూడాలని చెప్పారు. ఇందుకు విద్యాశాఖ పరిధిలో ఉన్న స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. సరైన సౌకర్యాలు లేని పాఠశాలలను దగ్గరలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలానికి తరలించాలని.. నర్సరీ నుంచి 4వ తరగతి వరకు నూతన స్కూల్స్‌ను పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించాలని అన్నారు. అక్కడ కార్పొరేట్ స్కూల్ స్థాయిలో అన్ని వసతులతో విద్యను అందించే ఏర్పాటు చేయాలి.. విద్యార్థులకు పాలు, బ్రేక్ ఫాస్ట్, లంచ్ అందించేలా ప్రణాళికలు.. 2026 జూన్‌లో అకడమిక్ ఇయర్ నుంచి అమలు జరిగేలా యాక్షన్ ప్లాన్2తో ముందుకెళ్లాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.



# ఇబ్బందుల్లో పడనున్న తెలంగాణ రాష్ట్రం..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయాక తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్ తో సుసంపన్నంగా ఉండేది. నిధులు, నీళ్లు, నియామకాలు అన్న నినాదంతో సాగిన తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున రేగింది.. కేసిఆర్ నాయకత్వంలో ప్రత్యేక తెలంగాణను సాధించుకున్నాం... తెలంగాణ వాసులంతా ఎంతో సంతోషంగా ఫీల్ అయ్యారు.. కానీ ఆ సంతోషం ఎంతో కాలం నిలువలేదు...ముఖ్యమంత్రిగా కేసీఆర్ 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశాడని తీవ్రమైన విమర్శలు చేసి ప్రజల్లోకి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది... యువ నాయకుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించాడు.. రాష్టానికి ఏదో చేస్తాడని భావించిన రేవంత్ రెడ్డి కూడా కేసీఆర్ బాటలోనే పరిపాలన కొనసాగిస్తుండడం ఆందోళన కలిగించింది.. దీనికి తోడు మిగులు బడ్జెట్ లో ఉన్న రాష్ట్రం అప్పులు పాలు కావటం గత పది సంవత్సరాల్లో మనం చూసాం.. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని ఆర్థికంగా గట్టెక్కించే ప్రయత్నాలు ఒక్కటి కూడా సాగకపోవడం దురదృష్టకరం... ఈ క్రమంలోనే తెలంగాణ రాష్ట్రానికి ఆర్థిక మాంద్యం ఎదురవబోతోంది అన్న విషయం ఆందోళన కలిగిస్తోంది.. మరి ఈ పరిస్థితులను రేవంత్ సర్కార్ ఎలా ఎదుర్కోబోతోంది అన్నది ఉత్కంఠగా మారింది...




- ప్రభుత్వానికి ఎదురవనున్న పెను సవాళ్లు
- ఆర్థిక ఇబ్బందులతో అంతులేని ఇబ్బందులు
- మైనస్ లోకి చేరనున్న ద్రవ్యోల్బణం
- సామాన్య ప్రజలకు కొంతమేర ఉపశమనం
- రిటైల్ బిజినెస్ లో కనిపిస్తున్న తగ్గుదల
- మూడు నెలల పాటు ప్రభుత్వానికి గట్టి దెబ్బ
- నిపుణులతో చర్చిస్తున్న ముఖ్యమంత్రి
- ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంలో ఎదురవబోతున్న సమస్యలు
- స్థానిక ఎన్నికల్లో ఇప్పటికే గందరగోళ పరిస్థితి
- బీసీ రిజర్వేషన్ల ప్రక్రియలో అనిశ్చిత పరిస్థితి
- ఇప్పుడు ఆర్థిక మాంధ్యాన్ని ఎలా ఎదుర్కొంటాడో రేవంత్ రెడ్డి తెలివికి ఒక పరీక్ష
- తెలంగాణలో ఎదురవబోతున్న పరిస్థితులపై ' ఫోరమ్ ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ" అందిస్తున్న ప్రత్యేక కథనం

(స్పెషల్ కరస్పాండెంట్)

**హైదరాబాద్, అక్టోబర్ 17 ( భారత శక్తి ) :** తెలంగాణలో ద్రవ్యోల్బణం మరోసారి మైనస్‌లోకి చేరింది. దీంతో ప్రజలకు ఉపశమనం లభించినా ప్రభుత్వానికి మాత్రం ఆదాయం తగ్గిపోయే ప్రమాదం ఏర్పడింది.. తాజాగా విడుదల చేసిన ప్రభుత్వ గణాంకాల ప్రకారం దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం రేటు సెప్టెంబర్‌లో గణనీయమైన తగ్గుదలను నమోదు చేసింది. వినియోగదారుల ధరల సూచిక అంటే సీపీఐ ఆధారంగా రిటైల్ ద్రవ్యోల్బణం ఆగస్టులో 2.07 శాతం నుండి సెప్టెంబర్ లో 1.54 శాతానికి పడిపోయింది. రాష్ట్రంలో జూన్ లో 0.93% జూలై లో 0.44, సెప్టెంబర్ లో 0.15శాతాలలో వరుసగా నాలుగు నెలల్లో మూడు నెలలు డిఫ్లేషన్ నమోదు అయింది. దేశ వ్యాప్తంగా తెలంగాణతో పాటు మరో మూడు రాష్ట్రాల్లో మైనస్ ద్రవ్యోల్బణం నమోదైంది. వాటిలో యూపీ 0.61శాతం, అస్సాం 0.56శాతం, బీహార్ 0.51శాతం ఉన్నాయి.



*** మూడు నెలలు ప్లస్...మూడు నెలలు మైనస్ :**

తెలంగాణలో ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరునెలల్లో మూడు నెలలు ప్లస్, మరో మూడు నెలలు మైనస్ ద్రవ్యోల్బణాన్ని నమోదైంది. గత జూన్ లో 0.93శాతం, జులైలో 0.44లో మైనస్‌గా నమోదైన ద్రవ్యోల్బణం ఆగస్టులో 0.94ప్లస్‌కు చేరింది.

మళ్లీ సెప్టెంబరులో మైనస్‌కు పడిపోయింది. ఈ గణనీయమైన తగ్గుదల ప్రధానంగా "అనుకూలమైన బేస్ ఎఫెక్ట్" ఆహార ధరలలో తగ్గుదల కారణంగా నమోదైందని జాతీయ గణాంక కార్యాలయం అంటే ఎన్ఎస్ఓ పేర్కొంది. ఆహార ద్రవ్యోల్బణం 2.28శాతం నమోదైంది... సెప్టెంబర్ 2025లో ఆహార ద్రవ్యోల్బణం ప్రతికూలంగా 2.28శాతం, ఇది మునుపటి సంవత్సరంతో పోలిస్తే ఆహార వస్తువులు ధరలు తగ్గుముఖం పట్టడాన్ని సూచిస్తుంది.

జాతీయస్థాయిలో 2024లో 5.49 శాతం వరకు ఉన్న ద్రవ్యోల్బణం ఇప్పుడు 1.54 శాతానికి పడిపోయింది. ఇదే సమయంలో ఆహార ద్రవ్యోల్బణం 9.24% నుంచి 2.28%కి తగ్గిపోయింది.




కూరగాయలు, వంటనూనెలు, పండ్లు, పప్పుదినుసులు, చిరుధాన్యాలు, గుడ్ల ధరలు పడిపోవడమే దీనికి కారణమని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సెప్టెంబరులో అత్యధిక ద్రవ్యోల్బణం నమోదైన రాష్ట్రాల్లో కేరళ 9.05శాతం, జమ్మూకశ్మీర్ 4.38శాతం, కర్ణాటక 3.33శాతం, పంజాబ్ 3.06శాతం, తమిళనాడు 2.77శాతం ఉన్నాయి. అదే సమయంలో ఏపీలో ఇది 1.36శాతం మేర నమోదైంది.

**కారణాలను ఒకసారి విశ్లేషిద్దాం :**

తెలంగాణలో గత మూడు నెలలుగా అంటే జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 2025లో ద్రవ్యోల్బణం ప్రధానంగా రుణాత్మకంగా ఉండటం, అంటే డిఫ్లేషన్ స్థితికి కారణాలు పలు ఆర్థిక, విధానపరమైన అంశాలు. గత నాలుగు నెలల్లో మూడు నెలలు డిఫ్లేషన్ నమోదైంది. జూన్ 0.93శాతం జూలై 0.44శాతం, సెప్టెంబర్ 0.15శాతం, ఆగస్టులో మాత్రం సానుకూలంగా +0.94శాతం ఉంది.

**ఆహార ధరల పతనం :**

డిఫ్లేషన్‌కు ముఖ్య కారణం ఆహార ఉత్పత్తుల ధరలు తగ్గడం. ముఖ్యంగా కూరగాయలు, ధాన్యాలు, పప్పులు, ఆయిల్స్ వంటి అంశాల ధరలు నిరంతరంగా తగ్గుముఖం పట్టాయి. ఇది రెండు వరుస నెలలు రుణాత్మక ఆహార ద్రవ్యోల్బణానికి దారి తీసింది. ఇది సరఫరా పెరిగినా, డిమాండ్ తగ్గినా లేదా బేస్ ఎఫెక్ట్స్ వల్ల కావచ్చు.

**సంక్షేమ పథకాలు, ప్రభుత్వ విధానాలు:**

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ధరల తగ్గుదలకు సహకరించాయి.

ఉదాహరణకు...22 అవసరమైన ఆహార, గృహ వస్తువులపై ట్యాక్స్. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, రూ. 500 సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ. 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్, రేషన్ కార్డు హోల్డర్లకు ఉచిత ఫైన్ రైస్. ఇవి ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గించి, ధరలు పడిపోవడానికి దోహదపడ్డాయి.

**ఆర్థిక ఒత్తిడి, డిమాండ్ తగ్గుదల:**

ప్రతిపక్షాలు ఇది ఆర్థిక కుదుపుకు సంకేతమని, డిమాండ్ తగ్గడం, పెట్టుబడులు తగ్గడం, ఉపాధి



అవకాశాలు తగ్గడం వంటివి కారణాలని చెబుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ మందగమనం మరింత తీవ్రంగా ఉంది. ఇది వ్యాపారాలు, ఉద్యోగాలు, రాష్ట్ర ఆదాయంపై ప్రభావం చూపుతుందని ఆర్థికవేత్తలు హెచ్చరిస్తున్నారు. జాతీయ స్థాయిలో ద్రవ్యోల్బణం 1.54 శాతంగా ఉండగా, తెలంగాణలో ఇది రుణాత్మకంగా ఉండటం రాష్ట్రానికి ప్రత్యేకమైనది. ఇది స్వల్పకాలికంగా వినియోగదారులకు లాభదాయకమే అయినా, దీర్ఘకాలికంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేయవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు...

---

## జాగృతి కవితక్క జనం బాటను విజయవంతం చేయాలి

: కప్పాటి పాండురంగా రెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 17 (భారత శక్తి) : రంగారెడ్డి జిల్లా జాగృతి విస్తృత స్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి ఆద్వర్యంలో శుక్రవారం జాగృతి భవన్లో ...తెలంగాణ వ్యాప్తంగా సమాజం లోని అన్ని వర్గాలవారితో మమేకం అయ్యేందుకు ప్రజల బాట పట్టనున్న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత విస్తృత జన యాత్రలతో జనం మధ్యకు రానున్నారు కాబట్టి యత్రను విజయవంతం చేయటకొరకు జిల్లా యాత్ర పర్యవేక్షకులు రాష్ట్ర నాయకులు కోల శ్రీనివాస్,నరేష్, అర్చన సేమపతి సమక్షంలో జిల్లా ముఖ్యనాయకుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పాండురంగా రెడ్డి తోకలసి వారు మాట్లాడుతూ సామాజిక తెలంగాణ కోసం, సమాన న్యాయం కోసం, నడుము బిగించిన ప్రజా నాయకురాలు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కవితక్క గారి నాయకత్వంలో ఈ నెల25 నుండి మొదటగా నిజాంబాద్ జిల్లా నుండి మొదలుకొని తెలంగాణ 33 జిల్లాలలో జాగృతి అధ్యక్షురాలు జనం బాట పట్టనున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం భౌగోళికంగా ఏర్పడినా ఆదివాసి గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు,రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక చట్టాలను, హక్కులను, జీవోలను ఉల్లంఘిస్తున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అని వారు అన్నారు. అదేవుదంగా పెరిగిన బీసీ జనాభా ప్రతిపాదిక మీద 42 శాతం రిజర్వేషన్ సాధనకై పోరాటం చేయడం, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్రాలంటీల అమలుకై పోరాటం ముఖ్యంగా తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు.రాష్ట్రం వచ్చిన సాధించలేని ఉద్యమ ఆకాంక్షలు,ఉద్యమకారుల సమస్యలు, అదేవిధంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుద్యోగులు యువత,రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కార్మికులు, శ్రామికుల ఇబ్బందులు, మహిళల సమస్యలు నెరవేరని హామీలు, ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యల పోరాటానికై జాగృతి అధ్యక్షురాలు కవిత జనం బాట పట్టనున్నారని వారు అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారి లావణ్య రాష్ట్ర నాయకులు ముస్తపా,ఎ. రామకోటి, రాము యాదవ్,నవీన్ గౌడ్,బి సందీప్ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందుగుల సత్యనారాయణ, వుండెల బాబురావు,ఎస్ రమేశ్, వేద భవాని,అభిషేక్ రెడ్డి,సాల్వా చారి,బాలాజీ వుదయ్, రవి నాయక్,టి.స్వప్న,పి నరేష్ బార్గవ యాదవ్,రాజ్‌కుమార్, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

---

## నగరం నడిబొడ్డున ఆక్రమణల పర్వం
## ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా

* **గోషామహల్ నియోజకవర్గం కుల్సుంపురాలో కబ్జాలను తొలగించిన హైడ్రా**
* **1.30 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం**
* **రూ. 110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా**
* **ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని భావించిన ప్రభుత్వం**
* **డబుల్ బెడ్ రూం ఇళ్లకు ప్రతిపాదనలు చేస్తున్న ప్రభుత్వం**

హైదరాబాద్, అక్టోబర్ 17 (భారత శక్తి) : ఆసిఫ్‌నగర్ మండలం, గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపూర్ విలేజ్‌లోని సర్వే నంబరు 50లో ఆక్రమణలను తొలగించిన హైడ్రా.

* అశోక్ సింగ్ అనే వ్యక్తి స్వాధీనంలో ఉన్న మొత్తం 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా.
* ప్రభుత్వ భూమిని ఆక్రమించి.. అందులో







షెడ్డులు వేసి విగ్రహతయారీదారులకు అద్దెకు ఇస్తున్న అశోక్ సింగ్.
* కుల్సుంపురలో ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ హైడ్రాను కోరిన హైదరాబాద్ కలెక్టర్.
* ప్రజావసరాల కోసం వినియోగించాలని ప్రభుత్వ ఆలోచన.
* గజం స్థలం కూడా దొరకని కుల్సుంపురలో పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు నిర్మించాలనే ఆలోచనలో ప్రభుత్వం.
* హైడ్రాకు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేసిన స్థానికులు.
* రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన హైడ్రా అధికారులు.
* ప్రభుత్వ భూమిగా నిర్ధారించుకున్న హైడ్రా అధికారులు.
* హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారి ఆదేశాల మేరకు శుక్రవారం ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికారులు.
* తన భూమిగా పేర్కొంటూ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించిన అశోక్ సింగ్.
* ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు చెప్పిన సిటీ సివిల్ కోర్టు.
* ఇప్పటికే రెండు సార్లు ఆక్రమణలను తొలగించిన రెవెన్యూ అధికారులు
* అయినా ఆ స్థలం ఖాళీ చేయకుండా.. అద్దెలు అనుభవిస్తున్న అశోక్ సింగ్.
* ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడిన అశోక్ సింగ్.
* అశోక్ సింగ్‌పై వివిధ పోలీసు స్టేషన్లలో భూ కబ్జాదారుడుగా, రౌడీ షీటర్‌గా పేర్కొంటూ పలు కేసులు.
* లంగర్‌హౌస్, మంగళహాట్, శాహినాయత్ గంజ్ పోలీసు స్టేషన్లలో అశోక్ సింగ్‌పై 8కి పైగా కేసులు.
* ఇదే ప్రభుత్వ భూమికి ఆనుకుని ఉన్న ప్రాంతంలో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మించిన ప్రభుత్వం.
* ఫెన్సింగ్ పనులు కూడా పూర్తయ్యాయి.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.